నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం డిసెంబర్ 08, 2024 www.navatelangana.com

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను కలిసిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ పోచమ్మమైదాన్‌లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్వగృహంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు కలసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘం నాయకులు రామ రాజేష్‌కన్నా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17, 541 మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నారని చెప్పారు. ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేసి బేసిక్ పే అమలు చేయాలని తెలిపారు. అలాగే ఈనెల 9న అసెంబ్లీ సమావేశాలలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ మీ సమస్యలు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, యువనేత మురళీ, దామర కృష్ణ, కోరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరు చేయాలి

డీసీసీబీ సమీక్షలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్‌రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట



డీసీసీబీ బ్యాంకు పరిధిలో రుణాలు రికవరీ చేస్తూనే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు కొత్త రుణాలు మంజూరు చేయాలని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకు కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొర్రూరు, వర్ధన్నపేట ఐనవోలు, డీసీసీబీ బ్యాంకుల మేనేజర్‌లు అధికారుల సమీక్ష సమావేశం తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ వర్ధన్నపేట తొర్రూరు, ఐనవోలు బ్రాంచిలలో మంజూరు చేసిన రుణాలకు సంబంధించిన రికవరీ, డిపాజిట్ల లక్ష్యాలకు గాను నవంబర్ 30 వ తేది వరకు సాధించిన ప్రగతిపై అడిగి తెలుసుకున్నారు. అనుకున్న లక్ష్యాల మేరకు పని చేయాలన్నారు డీజీఎం, నోడల్ అధికారులు, బ్రాంచి మేనేజర్‌లకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజేష్ కన్నా, డీజీఎం అశోక్, ఎజీఎం గొట్టం స్రవంతి, మేనేజర్లు దేవి, సమత, శ్రవణ్, భద్రునాయక్, సీఈవోలు వెంకన్న, సంపత్, సోమిరెడ్డి, యాదగిరి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన రాజశేఖర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ హైదరాబాద్‌లో కలిశారు. ఈసందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ పరిస్థితిని, ఇన్‌ఛార్జ్ లేకపోవడంతో కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకెళ్లినట్లు రాజశేఖర్ తెలిపారు.

దివ్యాంగులకు ట్రైన్ కన్షియన్ సర్టిఫికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజీమ్

నవతెలంగాణ-వరంగల్



దివ్యాంగులకు ట్రైన్ కన్షియన్ సర్టిఫికెట్ ఇప్పించాలని నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ అన్నారు. ఎంజీఎంలో నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి ఆధ్వర్యంలో ఎంజీఎం ఇన్‌ఛార్జ్ పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తీసుకున్న ట్రైన్ కన్షియన్ సర్టిఫికెట్‌లను రైల్వే అధికారులు తిరస్కరిస్తున్నారని తెలిపారు. రైల్వే కార్యాలయంలో చాలావరకు ట్రైన్ పాస్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా అర్హత గల డాక్టర్‌ను ప్రత్యేకంగా నియమించి రైల్వే కన్షియన్ సర్టిఫికెట్ ఇప్పించాలని తెలిపారు. ఇన్‌ఛార్జ్ సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ సానుకూలంగా స్పందించారు. ఈకార్య క్రమంలో సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు అంబటి రాజేందర్, ప్రధాన కార్యదర్శి గై.సతీష్, కోశాధికారి బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

నవతెలంగాణ- చెన్నారావుపేట



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మం డలంలోని అక్కలచెడ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ లు ప్రారంభించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు తమ ధ్యానాన్ని తేమ, తాలు లేకుండా చూసుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామ రైతాంగం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసుధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, పంచాయతీ కార్యదర్శి చేరాలు, ఏవో గోపాల్ రెడ్డి, సీఈఓ చిట్టే రవి, సొసైటీ సిబ్బంది, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెళ్లి నర్సయ్యగౌడ్, బొంత శ్రీనివాస్, కుండె కుమారస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, ఎల్లగౌడ్, కొమ్మాలు, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై మామునూరు పీఎస్‌లో ఫిర్యాదు



నవతెంగాణ-వర్ధన్నపేట

షాద్‌నగర్ ఏమ్మెల్యే వీరపల్లి శంకర్ వెలమ కులస్థులపై అనుచిత వాఖ్యలు చేసినందున చెన్నారం గ్రామ వెలమ కులస్థులు మామూనూర్ పోల్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినవారిలో అన్నమనేని రంగారావు, అన్నమనేని అప్పారావు, గుజ్జ గోపాల్‌రావు, పొనుగోటి భాస్కర్‌రావు, అన్నమనేని సుధాకర్ రావు, అన్నమనేని రాజేశ్వర్ రావు, మాదారపు రవీందర్‌రావు, సుంచికాల రవీందర్‌రావు, అన్నమనేని దేవేందర్‌రావు, గుజ్జ రాజేశ్వర్‌రావు, అన్నమనేని రాజేష్, పసుపుల్ల రఘు, దుగ్యల తరుణ్‌లు ఉన్నారు.

జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన శివప్రసాద్

మంత్రి సురేఖ, కలెక్టర్‌ల చేతులమీదుగా బహుమతి ప్రధానం

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదవ తరగతి చదివే బీసీ హాస్టల్ విద్యార్థి కె.శివప్రసాద్ ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాస రచన పోటీలలో పాల్గొని ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు బీసీ హాస్టల్ వార్డెన్ ధరంసోత్ వీరన్న శనివారం తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో శివప్రసాద్ పాల్గొని ప్రతిభ కనబరిచారని, ఖిలా వరంగల్‌లో జరిగిన ప్రోగ్రాంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి చేతులమీదుగా శివప్రసాద్ బహుమతి అందుకున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా శివప్రసాద్‌ను మోడల్ స్కూల్ అధ్యాపకులు, హాస్టల్ సిబ్బంది అభినందించారు.

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూనిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ..

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:





కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితుల లబ్దిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా మెగా టెక్స్ టైల్ పార్క్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సందర్శించారు. ఈసందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా 863 మంది భూ నిర్వాసితుల లబ్దిదారులకు ఐటి శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా ఈప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి రూ.5వేల కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పనలో భాగంగా ఏయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది పూర్తి అయిందని, ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మనముందే ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులను తీసుకువచ్చేందుకు స్వయంగా సీఎం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తున్నారని, గత ప్రభుత్వ పాలకులు ఎనాడైనా రాష్ట్ర సమస్యల పై ఢిల్లీకి వెళ్లిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతొందని వెల్లడించారు. పరకాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ నిధుల నుండి రూ.60లక్షల కేటాయించినట్లు వివరించారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజా పాలనకు ప్రజల అండదండలు ఉండాలని కోరారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా టెక్స్‌టైల్‌పార్క్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు లే అవుట్ ప్లాట్లు కేటాయించి భూ పట్టాలు అందించి రూ.కోట్లాది అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్స్‌టైల్‌పార్క్ ముంపుకు గురి కావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా నిధులు కేటాయించి వెంటనే నిధులు మంజూరు చేసి వరద నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈకార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలపై ప్రభుత్వ వేధింపులు అరికట్టాలి

ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

నవతెలంగాణ-వరంగల్



లెప్రసీ, పల్స్ పోలియో, టీబీ బకాయి, పారితోషికాలు చెల్లించాలని పోరాటం చేస్తున్న ఆశాలపై ప్రభుత్వ వేధింపులు అరికట్టాలని ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఎదుట చినగారి రాణి అధ్యక్షతన శనివారం ధర్నా నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బకాయి పారితోషికాలు వెంటనే విడుదల చేసిన తరువాతనే కొత్త సర్వేలు చేపించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఈనెల 2వతేదీ నుండి పోరాడుతున్నారని, సీఐటీయూ ఆశాల సమస్యలు ఎప్పటికప్పుడు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు దృష్టికి తీసు కెళ్ళామని, బకాయిలు ఇప్పించి ఆతరువాతనే కొత్త సర్వేలు చేపించాలని వినతి పత్రం ఇచ్చామని, అయినా కింది అధికారులు ఆశాల మీద వేధింపులకు పాల్పడుతున్నారని, పనిలో నుండి తీసేస్తామని బెదిరిస్తున్నారని, తక్షణమే ఆశాల పట్ల వేధింపులు, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించడం విస్మరించి ఆశాలపట్ల బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదని, వెంటనే బెదిరింపులు ఆపాలని లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీపీహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరికి వినతిపత్రం అందజేశారు. వారు వేధింపులు అరికడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈధర్నాలో ఆశా జిల్లా కార్యదర్శి చైతన్య, పద్మ, సుజాత, రజిని, రమ, మాధవి, మంజుల, అన్నపూర్ణ, సువర్ణ, కవిత, సంధ్య, సరిత, భవాణి, రజిత, సునిత, నజియా, సోని, అనిత తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి హత్య చేసిన నిందితుడు అరెస్ట్

వివరాలు వెల్లడించిన ఏసీపీ నందిరామ్‌నాయక్

నవతెలంగాణ-వరంగల్

ఈనెల 2న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి రాజమోహన్‌ను హత్య చేసిన నిందితున్ని మట్టెవాడ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వరంగల్ ఏసీపీ నదిరామ్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం జక్కుల శ్రీనివాసరావు(45) ప్రధానమంత్రి యోజన స్కీమ్‌లో కో-ఆర్డినేటర్ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రెవెన్యూకాలనీ, ప్రగతి నగర్, హనుమకొండలో నివసిస్తున్నారని, స్వగ్రామం కోమటిపల్లి, మంగపేట మండలం, ములుగు జిల్లాకు చెందిన వారని తెలిపారు. నిందితుడు ప్రగతినగర్, రెవెన్యూకాలనీలో కిరాయికి ఉంటూ కోమటిపల్లికి సంబంధించిన మణెమ్మ అనే మహిళతో సహజీవనం చేస్తున్నారని, గత రెండు నెలల క్రితం ఒక మొబైల్ ఫోన్ దొరకడంతో అట్టి ఫోన్ ఇచ్చే క్రమంలో మృతుడు వెలిగేటి రాజమోహన్ పరిచయమయ్యారు. నిందితుడు తన బిజినెస్ కు రూ.5 లక్షలు అవసరం ఉందని మృతుడిని అడగడం, ఈ క్రమంలో వీరిద్దరూ కలిసి గత రెండు నెలలుగా క్రమం తప్పకుండా మందు తాగడం, నిందితుడు మృతుడిని డబ్బుల గురించి ఒత్తిడి చేశారు. మృతుడు ప్రస్తుతం తన దగ్గర లేవని అనడంతో, నిందితుడు ఒంటిమీద ఉన్న బంగారాన్నయినా ఏ విధంగానైనా తీసుకోవాలనే ఆలోచనలో ఒక పథకం పన్నారు. ఈ నెల2 న రాత్రి తాగుదామని చెప్పి మృతుడిని నమ్మించి మృతుడికి బాగా మద్యం తాగించిన తర్వాత రోకలి బండతో మృతుని తలపై విచక్షణారహితంగా పలుమార్లు కొట్టాడు. అతని ఒంటిపై ఉన్న బంగారుబ్రాస్‌లెట్ గొలుసు, మూడు ఉంగరాలు తీసుకొని రంగంపేట ఏరియాకి వచ్చి అక్కడ ఎలాంటి జన సంచారం లేకపోవడంతో రోడ్డు ప్రక్కన కారును నిలిపి రోడ్డుకు నడుచుకుంటూ వచ్చి ఒక ఆటోలో వెళ్లిపోయారు. ఇంటి దగ్గర ఎలాంటి ఆధారాలు దొరకకుండా అన్నింటినీ కడిగేసి వెనుక తుప్పల్లో దాచి పెట్టాడు. ఈక్రమంలో నేర స్థలం వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోయినప్పటికిని పోలీసు వారు చాకచక్యంగా వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ సబ్ డివిజన్‌లోని క్రైమ్ పార్టీ ఆఫీసర్లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి సుమారు 1000 సీసీ కెమెరాలు పరిశీలించి, పట్టుకున్నామన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్టువాడ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ తుమ్మ గోపి, సబ్ ఇన్స్‌పెక్టర్ విట్టల్, నవీన్, సాంబయ్య, లచ్చయ్య, సబ్ డివిజన్‌కు సంబంధించిన క్రైమ్ పార్టీ సిబ్బందిని వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్, డీసీపీ సలీమా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాలు అభినందించారు.

అంబేద్కర్ తెలంగాణ తల్లిని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్యే దొంతి ప్రోద్భలంతోనే అక్రమ కేసులు
అక్రమ కేసులను ఉపేక్షించేది లేదు
హామీలపై ఏడాదిగా ఓపిక పట్టాం
అమలు చేసే వరకు వెంటాడుతాం..
మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నర్సంపేట





సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన బీఆర్అంబేద్కర్‌ను, తెలంగాణ తల్లిని అవమానించాడని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. సిటిజన్ క్లబ్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేదన్నారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. హామీలు అమలు చేయాలని నిరసన తెలిపితే అక్రమ అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్నాడన్నారు. నాడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు స్ఫూర్తినిపింది బీఆర్అంబేద్కర్ అని గుర్తించి ఆయన భవిష్యత్ తరాలకు స్ఫూర్తికి చిహ్నంగా దేశంలోనే 150 అడుగుల ఎత్తు విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. ఆమహనీయుని వర్ధంతి రోజున బీఆర్ఎస్ నాయకత్వం నివాళి అర్పించకుండా అడ్డగించాడన్నారు. పోలీసు పహార నడుమ వర్ధంతి సాగిందన్నారు. తెలంగాణ తల్లి అందరికి తల్లి లాంటిదని ఉద్యమానికి నిలువెత్తు సాక్షిగా నిలిచిన విగ్రహ రూపం మార్చేసి కొత్త విగ్రహం ఏర్పాటు చేయడం తల్లిని అవమానించడమే అవుతుందన్నారు. నాడు పీసీసీ హోదాలో ములుగులో ప్రగతి భవనం కూల్చండి నక్సలైట్లకు పిలుపునిచ్చిన రేవంత్‌రెడ్డి నేడు నక్సలైట్లను ఎన్‌కౌంటర్‌ల పేరిట కాల్చి చంపు తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఏడో పేజీలో అధికారంలోకి వస్తే ఎన్‌కౌంటర్‌లు ఉండవని హామీ నిచ్చారని గుర్తు చేశారు. ఇటీవల ఏడుగురు నక్సలైట్లను కాల్చిచంపింది రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనన్నారు. ఏడాదిగా నర్సంపేటలో పోలీసులు అరాచకాలతో విధ్వసం సాగు తుందన్నారు. నిరసనలు తెలిపిన బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారన్నారు. నాడు కేసీఆర్‌ను ఒప్పించి నర్సంపేటకు మెడికల్ కాలేజీని నిర్మించి అప్పగించామని ప్రారంభం రోజున తనను గృహ నిర్బంధం చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కనీసం కాలేజీ, ఆసుపత్రికి భూమిని కొనుగోలు చేసిన దొడ్డ మోహన్ రావు అనే పెద్ద మనిషిని కనీసం గౌరవించలేని సంస్కారం లేని మూర్ఖులు అని దుయ్యపట్టారు. ఏడాదిగా ఓపిక పడితే అరాచకాలు సాగాయని ఇకపై సహించేది లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చిన అభివృద్ధి పనులను రద్దు చేయించి తిరిగి టెండర్‌లు వేసి తాము చేసినట్లుగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. రూ.వందల కోట్లు వెనక్కి పంపించారని అభివృద్ధి ఏడాదిలో అటు కెక్కిందన్నారు. రూ.75 కోట్ల వ్యవసాయ యాంత్రీకరణ నిధులను ఉపయోగి ంచుకోలేని దద్దమ్మలని నాడు రూ.15 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యాయని మిగతావి తెప్పించి రైతులకు 50 శాతం సబ్సిడీపై యూనిట్‌లను ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేయ డంలో పూర్తిగా విఫలైమైయ్యారని, ఇప్పటి వరకు రాష్ట్రంలో కోటి టన్నులధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి 11లక్షల టన్నులను మాత్రమే కొన్నారని తెలిపారు. నియోజకవర్గంలో 2.40లక్షల టన్నులకు కేవలం 46 వేలు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. కొనుగోలుపై అనేక కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. విసిగి వేసారిన రైతులు ప్రయివేటు వ్యాపారులకు అమ్మకం చేసి నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బోనస్ ఇస్తామని చెప్పినా రైతులు నమ్మలేని పరిస్థితి ఉందన్నారు. వివిధ శాఖలపై ఎమ్మెల్యే సమీక్ష చేసిన దాఖలాలు, మరో వైపు పోలీసు స్టేషన్‌లను అడ్డాగా మార్చుకొని కాంగ్రెస్ నాయకులు దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటీవల నర్సంపేట పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుడిచే ప్రాణ పాయం ఉందని అదే పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు ఫిర్యాదు చేయడమే ఇందుకు నిదర్శన మన్నారు. సాక్ష్యాత్తూ ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి ఇచ్చిన ఫిర్యాదుపై సీఐ ఎఫ్ఐఆర్ కూడా చేయని పరిస్థితి ఉందన్నారు. సామాన్యుడు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించాలంటే భయపడుతున్నాడన్నారు. ప్రజలకు ఇచ్చిన మార్పు ఇదేనా అంటూ ప్రశ్నించారు. పోలీసులపై చట్ట పరిధిలోనే సమధానం చెబుతామని న్యాయపోరాటం చేసి చట్టాన్ని ఉల్లంఘించే వారు తగిన మూల్యం చెల్లించుకునేదాకా ఒదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ఈయన సీఎం మొఖం చూసింది లేదు.. అయన ఇక్కడకు వచ్చేది లేదని ఎద్దేవాజేశారు. మీరు కలుసుకొండి కలువకపోవడం మాకు అవసరం లేదని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలకు ఎవరు బాధ్యులో చెప్పాలన్నారు. ఇదేనా దొంతి ఏడాది పాలన, ప్రజలు కోరుకున్నది అంటూ ప్రశ్నించారు. అక్రమ కేసులు పెట్టే పోలీసులు ఖబర్దార్ అని ఇంతకు రెండింతలు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ నిరసనలు చేపడుతుందని కేసులకు భయపడేది లేదన్నారు. భవిష్యత్ పరిణమాలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్ని కేసులు పెట్టినా కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, చెట్టుపెల్లి మురళీధర్‌రావు, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బాల్నె వెంకన్న, భద్రయ్య భానోతు సారంగపాణి, శానబోయిన రాజ్‌కుమార్, పొన్నం మొగిళి, సంకిని సూరయ్య, మచ్చిక నర్సయ్య, రాము, గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

షాదనగర్ ఎమ్మెల్యే పై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-వర్ధన్నపేట

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులస్తుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వర్ధన్నపేట వెలమ సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం వర్ధన్నపేట ఎస్సై చందర్‌కు వెలమ సంఘం నాయకులు ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదులో పేర్కొంటూ చర్యలు తీసుకోవాలన్నారు. వెలమలపై భౌతిక దాడులు పాల్పడుతామని ఖబర్దార్ అంటూ బెదిరింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యే పై కఠిన చర్య తీసుకోవాలని వర్ధన్నపేట వెలమ సంఘం నాయకులు కె.దేవేందర్‌రావు, ఎ.కమలాకర్‌రావు, గుజ్జ సోమేశ్వరావు, దయాకర్‌రావు, వెంకటేశ్వరరావు, ఏకాంతరావు, పలువురు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులు సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలపై ఖండన



నవతెలంగాణ -నర్సంపేట

వెలమలపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వాఖ్యలను వెలమ సంక్షేమ సంఘం ఖండించింది. శనివారం పట్టణంలో వాఖ్యలు నిరసిస్తూ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమణామూర్తికి ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ తక్కళ్ళపెల్లి రవీందర్‌రావు, వెలమ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ కమిటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎ.మోహన్‌రావు, అధ్యక్షులు మేడవరపు కమలాకర్‌రావు, కార్యవర్గ సభ్యులు కోమాండ్ల భూపాల్‌రావు, సందినేని వెంకటేశ్వరరావు, ఇర్కు కోటేశ్వరరావు, సుధాకర్ రావు, హన్మంతరావు, నడిపెల్లి రాజేశ్వరరావు, బచ్చు వెంకటేశ్వరరావు, తక్కళ్ళపెల్లి సంపత్‌రావు, చలపతి రావు, పోలసాని రవీందర్‌రావు లతో పాటు సుమారు అరవై మంది వెలమ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈపంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కౌన్సిలర్ సమ్మెట సుధీర్‌లు కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సిలివేరు శ్రీధర్‌యాదవ్, బెజ్జం పాపారావు, దుబ్బాక శివకుమార్, విలాసారపు వెంకట్, ఎస్‌కే.షబ్బీర్, బక్కతట్ల రాజుకుమార్, గోధుమల విక్రమ్, అరెల్లి ప్రభాకర్, గుడిబోయిన కిరణ్, కొండేటి మధుకర్, ముంజ కృష్ణ, నీరటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా జీపీ కార్యాలయం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని తురుకల సోమారంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈక్రమంలో జీపీ ఆఫీస్‌ను శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం కేవలం నాలుగు నెలల్లో పూర్తి చేసిన సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్ లచ్చునాయక్ ను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, చల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతర కృషి

నవతెలంగాణ- పర్వతగిరి



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని దూపతండాలో జరు గుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే అహర్నిశలు బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నారని దీనికి దూపతండా పనులే నిదర్శమన్నారు. ఈప్రజా ప్రభుత్వంలో పర్వతగిరి మండలంలోని అన్ని తండాలకు తార్ రోడ్లు వేయించడం కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. పనులు ప్రారంభం కాగానే ఈప్రాంత రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు పూల్ సింగ్, రమేష్, యాకూబ్, బూత్ కన్వీనర్ విజేందర్, గ్రామ ముఖ్య నాయకులు తండాకు చెందిన రైతులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-నయీంనగర్



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 60వ డివిజన్ వడ్డేపల్లిలో శనివారం దాదాపు రూ.6.43 కోట్లతో అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నగర్ మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా రూ.1.40కోట్లతో నూతన పీహెచ్‌సీ నిర్మాణం, రూ.5 కోట్లతో నిధులతో డివిజన్ అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్‌ల నిర్మాణ పనులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకేరోజు దాదాపు రూ.6 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో అన్ని డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్,మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ ప్రెసిడెంట్ ఎనుకొంటి పున్నం, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదేళ్లలో చేయని అభివృద్ధి ఏడాదిలో చేశాం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



బీఆర్ఎస్ ప్రభుత్వంలో హయాంలో పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చేసి చూపించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సత్యసాయిగార్డెన్‌లో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహించారు. బస్టాండ్ కూడలి వరకు బైకు ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ తీసుకొని ఎల్కతుర్తి నుండి 7మండలాల్లో పలు అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు. మూడు జిల్లాల సరిహద్దు మండలం ఎలుకతుర్తిని అగ్రభాగంలో నిలిపేందుకు గాను బస్టాండ్ కూడలి వద్ద సుందరీకరణ పనులకు రూ.1.53 కోట్లు, మండల కేంద్రంలో కేజీబీవీ రూ.3.25 కోట్లతో జూనియర్ కాలేజ్ నిర్మాణం, అదే విధంగా రూ.2లక్షల రుణమాఫీ చేసామని గుర్తు చేశారు. త్వరలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఇస్తున్నామన్నారు.అనంతరం యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలిచిన అంబాల శ్రీకాంత్. బక్కిని, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సుకినే సంతాజీ, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సీనియర్ నాయకులు గోలి రాజేశ్వరరావు, యాదగిరి గౌడ్, గూడెల్లి నవీన్, శనిగర వెంకటేష్, డాక్టర్ రమేష్ బాబు, దూలం ప్రభాకర్, గూటం జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో నాణ్యమైన భోజనం అందించాలి

- సమస్యలను పట్టించుకోని యూనివర్సిటీ వీసీ
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామన్ మెస్ సందర్శన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం సాయికిరణ్ ఆధ్వర్యంలో బాయ్స్‌కామన్‌మెస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం యూనివర్సిటీ అధికారులు అందించక పోవడంతో సగం మంది విద్యార్థులు డబ్బులు పెట్టి బయట తింటున్నారన్నారు. ఈ విషయం యూనివర్సిటీ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. మెస్ బిల్లులు విపరీతంగా పెంచిన యూనివర్సిటీ అధికారులు నాణ్యమైన భోజనం అందించడం లేదని విమర్శించారు. బాలికల కామన్‌మెస్‌లో కూడా అన్నం బాగుండడం లేదని, భోజనంలో పురుగులు వస్తున్నా వీసీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

మెను ప్రకారం టిఫిన్,లంచ్‌టైంలో ఒక గంట సమయం ఎక్కువ విద్యార్థులకు పెంచాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, మడికొండ రాజ్ కుమార్, కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి యాప్

నవతెలంగాణ-దామెర

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి యాప్ ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో దామెర మండలంలోని ఊరుగొండలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ప్రవేశపెట్టారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు జక్కుల రవీందర్, నల్ల సుధాకర్, సంధి మంజుల, పోలేపాక రాణి, గొల్లపల్లి కవిత, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలే పాక శ్రీనివాస్, జన్ను రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యకాలు దగ్ధం చేయవద్దు : ఏవో

నవతెలంగాణ-భీమదేవరపల్లి



రైతులు తమ పొలాల్లో వరి కోతలుకోసిన తర్వాత మిగిలిన అవశేషాలను కాల్చవద్దని మండల వ్యవసాయాధికారి ఎల్.పద్మ అన్నారు. మండలంలోని రంగయ్యపల్లి గ్రామ శివారు రైతులతో వరికొయ్యకాలు కాల్చవద్దంటూ శనివారం అవగాహన కల్పించారు. వరి కోతల వల్ల మిగిలిన అవశేషాలు కాల్చడం వల్ల పొలాల్లోని నైట్రోజన్ ఫాస్పరస్ పొటాషియం వంటి పోషకాలు లేకుండా పోతాయన్నారు. మట్టిలోని సూక్ష్మజీవులు నశించి భూమి సంతుల్యత దెబ్బతింటుందన్నారు. భూమిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందన్నారు. మరోదఫా వేసిన పంటలకు నీటి అవసరం ఎక్కువగా ఏర్పడుతుందన్నారు. కాల్చడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రతి ఒక్క రైతు వరి కోయగా మిగిలిన అవశేషాలను కాల్చవద్దని కోరారు.

విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని శనిగరంలో గురువారం రాత్రి మడలేశ్వర దేవాలయంలో స్వామివారి, అమ్మవారి విగ్రహాలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రజక సంఘం జిల్లా కార్యదర్శి కోడెపాక రవి అన్నారు. శనివారం రజక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మడలేశ్వర ఆలయంలో రాత్రి దుండగులు విగ్రహాలను శిరచ్ఛేదనం చేసినట్లు గుర్తులు ఉన్నాయన్నారు. దుశ్చర్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం హిందూదేవాలయాలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం డివిజన్ కార్యదర్శి వైనాల సాంబయ్య, మండల కార్యదర్శి కొలిపాక శంకర్, మండల అధ్యక్షులు ఆకునూరు తిరుపతి, జిల్లా నాయకులు సారయ్య మాదాసి కిరణ్ , రావుల కొమురయ్యలు పాల్గొన్నారు.

మహిళలపై హింసను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సమాజంలో మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న హింసను ఖండిస్తూ చైతన్య మహిళా సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రపంచ మానవ హక్కుల దినంను పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా స్త్రీలపై హింసను ఖండిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీపీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ రమాదేవి మాట్లాడుతూ భారత దేశంలో కూడా మహిళపై దాడులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, మహిళల హక్కులు కాలరాయ పడుతున్నాయన్నారు. మహిళలపై ఏదో ఒక రూపంలో హక్కులకు భంగం కలుగుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాల రాజు, శంకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జనగాం కుమారస్వామి, జిల్లా కన్వీనర్ చైతన్య మహిళా సంఘం అమిత, జ్యోతి రమణి, విలాసిని, రమ తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ సొసైటీకి సహకార భారతిచే ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీకి సహకార భారతిచే శనివారం ఉత్తమ అవార్డు వచ్చింది పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో సహకార భారతి 8వ జాతీయ మహాసభలు ఈనెల 6,7,8 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సహకారరంగంలో విశిష్ట సేవలందిస్తున్న ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి , మార్కెటింగ్ సొసైటీని సహకార భారతి మొదటి వర్కింగ్ ప్రెసిడెంట్ మహదేవ్ హరి ఉపాఖ్యఅన్నా సాహెబ్ గాడ్సేలె జీ జ్ఞాపకార్థం అందిస్తున్న అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డును ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్ యూఎస్ అవస్తి చేతుల మీదుగా అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అందుకున్నారు. సొసైటీకి ఉత్తమ సేవల అవార్డు రావడం పట్ల డైరెక్టర్లు, రైతులు, రాజకీయ నాయకులు, అధికారులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సమీకృత కలెక్టరేట్‌లో కనిపించని స్వచ్ఛత

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ కలెక్టరేట్ లో స్వచ్ఛత లోపించి పచ్చదనం పరిశుభ్రత శూన్యంగా దర్శనమిస్తుంది. చెత్త చెదారాలతో కలెక్టరేట్ నిండిపోయింది. కలెక్టరేట్ భవనం రాష్ట్ర ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రాత్రి విద్యుత్ లైట్ల అలంకరణతో శోభాయమానంగా కనిపించే సమీకృత కలెక్టరేట్ భవనం ఉదయం కలెక్టరేట్ ఆవరణ మొత్తం చెత్తచెదారంతో నిండి ఉంటుంది. వేలాది రూపాయలు వెచ్చించి నాటిన మొక్కలు ఎండి పోతుండడం, కలెక్టరేట్ లో కాకతీయ కళా తోరణం దగ్గర పిచ్చి మొక్కలతో నిండిఉంటున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. పేరుకే స్మార్ట్ సిటీ కానీ ఎక్కడ కూడా సంపూర్ణంగా అలంకరణ లైట్లు వెలగడం లేదు. రోడ్డు మీద పూల కుండీలు ఎండిపోవడం, ఆహ్లాదాన్ని అందించే ఫౌంటేయిన్‌లు పనిచేయక పోవడంతోపాటు కలెక్టరేట్‌లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ సరిగా ఉండడంలేదు అయినప్పటికీ పనుల నిర్వహణకు నిర్వాహకులకు లక్షలాది రూపాయలు బిల్లులు మెయింటెనెన్స్ కింద చెల్లిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత అధునాతనమైన సౌకర్యాలతో నిర్మించిన జిల్లా సమీకత కార్యాలయాల భవనంలో జిల్లాలో ఏ సమీక్ష సమావేశం నిర్వహించిన హనుమకొండ కలెక్టరేట్‌లోనే మంత్రులుగాని ముఖ్యమంత్రి గాని ఇక్కడ సమావేశం నిర్వహించడం జరుగుతోంది.



కానీ ఆ స్థాయిలో స్వచ్ఛత కనిపించడం లేదని సందర్శకులు విమర్శిస్తు న్నారు. ఎక్కడైనా స్మార్ట్ సిటీ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తున్నారు. కానీ నిర్వహణ చేయడం లేదు. ఇప్పటికైనా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలోపై కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. సూర్య నారాయణ వివరణ కోరగా వెంటనే శుభ్రం చేయిస్తామని అన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- కార్మికులు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి
- సీఐటీయూ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డిసెంబర్ 7న డిసెంబర్ 9 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రూ.26వేల కనీసవేతనంపై చర్చించాలని కోరుతూ శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సీఐటీయూ, కేవీపీస్ కార్మిక, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, కేవీపీస్ జిల్లా నాయకులు బరుపట్ల, మహేష్, టీ.ఉప్పలయ్య, మంద సంపత్‌లు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఎండనక వాననక, చలికి వణుకుతూ ఈ రాష్ట్రంలో అందరికన్నా ఎక్కువ కష్టపడుతూ అతితక్కువ వేతనాలు పొందుతున్నారని తమ ఆరోగ్యాలని ఫణంగా పెట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ కార్మికులకు 26వేల కనీస వేతనాలతోపాటు పర్మినెంట్ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, పర్మినెంట్ గురించి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలను అసెంబ్లీ చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల కార్యదర్శి ఎర్ర నరేష్, మంద మల్లేశం, మారపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నయీంనగర్



ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధానన్యాయమూర్తి వీబీ.నిర్మలా గీతాంబ, హనుమకొండ ప్రధానన్యాయమూర్తి సిహెచ్.రమేష్ బాబులు పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్,హనుమకొండ జిల్లాకోర్టులలో, నర్సంపేట, పరకాలల మండల కోర్టుల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కక్షిదారులు తమ వీలునుబట్టి తమ కేసులను రాజీ కుదుర్చు కోవలసిందిగా కోరారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు,ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో కక్షిదారులు హాజరై తమకేసులను పరిష్క రించుకునేలా సిద్ధంకావాలని కోరారు. రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు.

వెలమ సమాజానికి ఎమ్మెల్యే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

- వెలమ సంఘం జిల్లా అధ్యక్షులు పేరాల మధుసూదన్‌రావు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వెలమ సమాజానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వెలమసంఘం జిల్లా అధ్యక్షులు పేరాల మధుసూదన్‌రావు డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేరాల మధుసూదన్‌రావు మాట్లాడుతూ వెలమకులంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వెలమ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు సరికాదని బేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యేస్థాయి వ్యక్తి ప్రవర్తన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని దుయ్యబట్టారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో గుజ్జ ప్రభాకర్‌రావు, తాళ్లపల్లి సోమేశ్వరరావు, సిద్దూరి స్వామిరావు, దేశినేని సత్యనారాయణరావు, పల్లెపాటబాలకృష్ణరావు,మార్నేని వెంకటేశ్వరరావు, రామారావు, తాటిపర్తి రామచంద్రరావు, తక్కలపల్లి దుర్గారావు, బోయినపల్లి సోమేశ్వరరావు, తాటిపర్తి రఘునందన్‌రావు, నాగిని జగదీశ్వరరావు, దన్నపనేని అజయ్‌కుమార్‌రావు, సాంబశివరావు, పొనుగోడు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : ఎంఈవో సత్యనారాయణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎలతుర్తి ఎంఈఓ సిహెచ్. సత్యనారా యణ అన్నారు. శనివారం సీఎంకప్ గ్రామస్థాయి పోటీలు ఎల్కతుర్తి కార్మెల్‌హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఎంపిక చేసి ఈనెల 10, 11వ తేదీలో ఎల్కతుర్తిలోని కార్మెల్‌హైస్కూల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు క్రీడాస్ఫూర్తిలో వెలగాలని సూచించారు. ఎల్కతుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల చెందిన దాదాపు 700 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని 19 గ్రామాల్లో సీఎం కప్ గ్రామస్థాయి పోటీలను నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం విజేతలకు శీలం మల్లేశం మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఎల్కతుర్తి వారి ఆధ్వర్యంలో అతడి కుమారుడు శీలం అనిల్ కుమార్ బహుమతులు అందజేశాడు.

ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు, ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌గౌడ్, స్పోర్ట్స్‌అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, ఎల్కతుర్తి విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్,పీడీ, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, శ్రీకాంత్, తిరుపతి, ప్రభావతి, కిరణ్, మౌనిక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యను పరామర్శించిన నాగుర్ల

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లికి చెందిన వడ్లపల్లి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా తెలంగాణ రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శనివారం రాజయ్య ఇంటికివెళ్లి పరామర్శించారు. అనంతరం అదేగ్రామానికి చెందిన తిప్పర్తి రాజిరెడ్డి, ఇనిగే రాజేశ్వరరావు ఇటీవల పరమపదించగా వారి నివాసానికి వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు నాగుర్ల ధర్మారావు, సంతోష్, వరికేల కిషన్ రావు, సూరావు కిషన్ రావు, తాళ్ల పెల్లి రమేష్, మోర్తాల దేవేందర్, కోడెపాక స్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

- శాయంపేటకు అంబులెన్స్ కేటాయింపు
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయించడంతో గత కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎన్నికల ముందు శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయిస్తానని హామీఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తన సీడీఎఫ్ నిధులనుండి రూ.30 లక్షల నిధులు అంబులెన్స్ కోసం కేటాయించడంతో, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ అంబులెన్స్‌ను శాయంపేటకు కేటాయించారు. శనివారం 108అంబులెన్స్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి పంపించారు. అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్ ఉండడానికి అధికారులతోమాట్లాడి ఏర్పాట్లు చేయనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్ చేతుల మీదుగా 108 ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలానికి 108 అంబులెన్స్ వాహనం రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు

నవతెలంగాణ-ఐనవోలు



టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం టీఎస్ యుటిఎఫ్ భవన్, దీన్‌దయాల్‌నగర్‌లో జరిగే జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్ అవుతారని తెలిపారు.

రైస్‌మిల్‌పై చర్యలకు సీపీఐ(ఎం) ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానీపర్తి గ్రామ శివారులోని లక్ష్మీ నరసింహ రైస్ మిల్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ ఎ.వెంకటిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గతంలో రబీ సీజన్‌లో సీఎంఆర్ ఎగగొట్టడం, 75ఏసీకేలకు అగ్రిమెంటు చేసుకొని రూ.40 లక్షల డిపాజిట్‌చేసి మిగతా రూ.35 లక్షలను చెల్లించని రైస్‌మిల్‌కు ఎక్కువ ధాన్యాన్ని అందించడం వలన 40ఏసీకే పూర్తయినక ఓపీఎంఎస్ఎస్ నమోదు కాకపోవడంతో రైతులకు డబ్బులు అందడం లేదన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి రైస్ మిల్లుకు చేరవేసిన 48 గంటల్లోపు డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన అమలు కావడం లేదని అన్నారు. ధాన్యం దిగుమతి కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని, తరుగు పేరుతో ధాన్యాన్ని తీసుకుంటున్నారని, సిఎంఆర్ ఎగొట్టిన మిల్లులకు ధాన్యం ఇవ్వద్దని ఆదేశాలున్న ప్రభుత్వ అధికారులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ధాన్యం సేకరణకు అవకాశం ఇచ్చారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తిరుపతి కోరారు.

మండల ప్రత్యేక అధికారిగా వెంకటేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఎమ్ వెంకటేశం శనివారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్‌కుమార్ సమక్షంలో మండలానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. మండలంలో అమలవుతున్న అభివృద్ధి పనులను ఆయా శాఖాధికారులతో సమీక్షించారు. ఈ మేరకు ప్రత్యేకఅధికారి మాట్లాడుతూ మండల అభివద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ కర్ణాకర్ రెడ్డి,ఇజిఎస్ ఎపిఓ విజయ లక్ష్మి, సూపర్ డెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-వేలేరు



ప్రముఖ పుణ్య క్షేత్రమైన గట్టు మల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపులు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు,జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్ పరిశీలనలో జరిగింది. శనివారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో గట్టుమల్లన్న ఆలయ త్రైమాసిక హుండీ లెక్కింపులుజరిగాయి. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గట్టు మల్లన్న దేవాలయ త్రైమాసిక ఆదాయం హుండీల ద్వారా రూ.43436, ఆర్జీత సేవల ద్వారా రూ.1,71,497 మొత్తం రూ.214933 వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపుల్లో ఒగ్గు పూజారులు, నాయి బ్రాహ్మణులు, అర్చకులు మహేష్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు.

దర్గాలో టీఆర్ఈ జేఏసీ పూజలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట్ జంక్షన్‌లో ఏర్పాటు చేస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరి పనులకు ఎటువంటి ఆటంకాలు జరుగకుండా రైల్వే కోచ్ ఫ్యాక్టరి పనులు సకాలానికి పూర్తి కావాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరి లో స్థానికులకే ఉద్యోగ అవకాశలు కలిగేలా కాజీపేట దర్గాలో తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సర్వమాత పూజలు నిర్వహించారు. శనివారం కాజీపేట్ అఫ్జల్ బీయబాని దర్గా పితాధిపతి కూసూర్ పాషా ఆశీస్సులతో దర్గాలో పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింఘారావు, కో-కన్వీనర్లు ఎం.మహేష్, డి.రవీందర్, జి.భాస్కర్, బి.మాధవరావు,వి నగేష్, ఎస్.రాజలింగం, వైస్‌చైర్మన్లు వి.రవీందర్, టి.ప్రవీణ్, ఎస్.లక్ష్మీనారాయణ, కె.ఉదయభాస్కర్, సంపత్, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-చిట్యాల



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూల్లో శనివారం జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన-2024లో చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ట్రాన్స్పోర్ట్ కమ్యూనికేషన్ రవాణా సమాచారం జూనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన కల్వచర్ల వీరేంద్రచారి, మక్కెన సాయిమోక్షిత్, ట్రాఫిక్‌రూల్స్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్‌కి వివరించారు. దీంతో కలెక్టర్ విద్యార్థులను అభినందించినట్లు మండల కేంద్రంలోని కాకతీయ. పాఠశాలక రెస్పాండెంట్ మహమ్మద్ రాజ్‌మహమ్మద్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి



పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న సహచరుడు అకాల మృతి చెందడంతో ఆ కుటుంబానికి క్లాస్మేట్స్ కలిసి రూ.15వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన ఎనగంటి భద్రయ్య వస్రా జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నాడు. అతనితో 1988-89 చదువుకున్న ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిగాల ఉదయ్ కుమార్, మేడిపల్లి వెంకన్న, బొమ్మగాని రవీందర్, శ్రీనివాస్, కూర రాజేందర్ (రాజు), కరుణాకర్ రెడ్డి కష్ణ ప్రసాద్ జంపాల కర్ణాకర్, కొత్త సుధాకర్ రెడ్డి, విజయ, హైమావతి, వాణిశ్రీ క్లాస్‌మెంట్స్ పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తాం

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీ అమలకు ప్రత్యేకంగా దృష్టి పెడతామని నియోజక వర్గంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి సరిగ్గా ఏడాది పూర్తయి, ప్రజా ప్రభుత్వం ప్రజావిజయోత్సవాలను జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్క రించుకుని ఏడాది కాలంలో భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాది కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, పిసిసి సభ్యుడు చల్లూరి మధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్,అనిల్, కురిమిల రజిత శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, నాయకులు నాగునూరి రజనీకాంత్,తోట రంజిత్, కడారి మాలతి, కమల పాల్గొన్నారు.

రేగొండ : ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ పాలన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నానని, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు అనేక నిధులు, రోడ్ల మరమ్మత్తులకు నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి మంజూరు చేశారు కానీ, నిధులు కేటాయించక పోవడంతో నిలిచిపోగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి విద్యను కొనసాగిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్‌రావు, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ సంపత్‌రావు, రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, జిల్లా నాయకులు అప్పం కిషన్, మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు మట్కా సంతోష్, పత్తి ప్రభాకర్, పత్తి తిరుపతి, ఆవుల మహేందర్, పోనుగోటి వీరబ్రహ్మం, వైనాల ప్రభాకర్, జోరు సుదర్శన్, తిరుపతి, నిమ్మల విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో భూపాలపల్లి



నియోజకవర్గాన్ని మండలాల్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివద్ధి పరుస్తూ అధిక నిధులు తీసుకువస్తూ మరింత అభివద్ధి చేయడమే తన లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ప్రజా పాలన విజయోత్సవ సంబరాల కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోకి ఎమ్మెల్యేను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, రామ్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మాజీ జడ్పిటిసిలు తిరుపతిరెడ్డి, ఓరంసమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకష్ణ, బుర్ర లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అనిల్ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు జిల్లా మండల నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలల్లో భాగంగా టేకుమట్ల, మండల కేంద్రంలో బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ప్రజా ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమాలకు డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ విజయోత్సవ సభలో టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యేకు భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.గతేడాది జూలైలో కురిసిన భారీ వర్షాలకు టేకుమట్ల రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య ఉన్న వంతెన ఫిల్లర్లు కుంగగా, రూ4.70కోట్లతో యుద్ధప్రాతిపదికన వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టి వంతెనను పున:ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ఆయా పలు గ్రామాలకు చెందిన మొత్తం 185మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు.

మిర్చి పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ

జిల్లా అధికారి డి. సంజీవరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



మిర్చి పంటలో తామర పురుగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి డి సంజీవరావు సూచించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లింగాల గ్రామంలో మిర్చి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. (త్రీప్స్ పార్వీ స్పైనస్) అనేక రకాల మొక్కల జాతులైన మిర్చి, వంగ, బొప్పాయి, బీన్స్, స్ట్రాబెర్రీ, దామంతి, అంతురియం, పైకస్ మొదలగు పంటలను ఆశించి నష్టం కలిగిస్తుందన్నారు. 2021-22 యాసంగిలో మిర్చి పంటను ఈ పురుగు సోకి గణనీయంగా నష్టాన్ని కలిగించింద న్నారు. తామర పురగు ఉదతిని అంచన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన/ వ్యవసాయ నిపుణలతో సర్వే నిర్వహి స్తున్నట్టు తెలిపారు. సర్వే బృందం సిఫార్సుల ఆధారంగా నివారణ, యాజ మాన్య చర్యలు సూచించ బడ్డా యని తెలిపారు. కొత్త రకం పురు గులో ప్రధానంగా పువ్వులు, ఆకుల అడుగు భాగంలో గుంపులుగా ఆశిస్తా యన్నారు. పిల్ల లార్వ పురుగులు ఆకుల దిగువ నుండి ఆశించి రసాన్ని పీలు స్తుందన్నారు. పూత అధికంగా రాలి తద్వారా కాయ ఉత్పత్తి తగ్గుతుంద న్నారు. నల్ల తామర పురుగు నియంత్రణ కోసం సమీకత యాజ మాన్య పద్ధతులు చేపట్టాలని సూచించారు. పంట సీజన్‌ను ముందుకు తీసుకెళ్లడం స్వల్ప కాలిక రకాలను సాగు చేయా లన్నారు.పురుగు తీవ్రంగా ఆశించిన మొక్కలను పీకి గుంతలో పాతి పెట్టాలి లేదా కాల్చాలని సూ చించారు. నీలిరంగు జిగురు అట్టలను ఎకరాలకు 40చొప్పున పంట ఎత్తులో ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత వరకు డ్రిప్ విధానంలో సాగునీరు అందించాలని సూచించారు.

కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యేకు సీఐటీయూ వినతి

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందించారు. అనంతరం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు మడిపల్లి స్వామి మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఇప్పటికే అనేక సంవత్సరాలుగా అనేక పోరాటాలు సమ్మెలు నిర్వహించామని, గత ప్రభుత్వ హయాంలో ఒక్క పైసా వేతనం పెంచలేదన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీ వేతనాలు పెంచలేదని ఆరోపించారు. సింగరేణి లాభాల్లో మాత్రం రూ.5వేలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చి అల్ప సంతో షాన్ని మాత్రమే మిగిల్చిందన్నారు. సింగరేణిలో 20ఏండ్లకు పైగా పని చేస్తున్న హౌస్ కీపింగ్, సివిక్, లోడింగ్ అన్లోడింగ్, నర్సరీ, సులభ టాయిలెట్ లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడం లేదని, పైగా వారిని సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా కూడా యాజమాన్యం గుర్తించడం లేదని, వారికి కనీస వేతనాలు సీఎం పిఎఫ్ , బోనస్ లాంటి కనీస హక్కులను సైతం అమలు చేయడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సార్లు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నేతత్వంలో ప్రభుత్వానికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, సింగరేణి అధికారులకు కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని అనేకసార్లు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల బాబు, భాస్కర్, రమేష్, సరళ, బిక్షపతి, శంకర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్

ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈ నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. శనివారం పోలీసు అధికా రులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కేజీబీవీలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో దుబ్బపేటలోని కేజీబీవీలో తాత్కాలిక ప్రాతిపాదికన గెస్ట్ లెక్చరర్లుగా పని చేయడానికి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి కొండ్ర మహేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీలోని సీఆర్టీ హింది, సీఆర్టీ ఇంగ్లీష్, సీఆర్టీ సోషల్ స్టడీస్, పీజీసీఆర్లో నర్సింగ్‌లో బోధించడానికి గెస్ట్ లెక్చరర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నర్సింగ్ పోస్టుకు బీఎస్సీ నర్సింగ్, ఇంగ్లిస్, హిందీ, సోషల్ స్టడీస్ బోధించడానికి డిగ్రీతో పాటు బీఈడీ చేసిన మహిళలు ఈ నెల10లోగా కళాశాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఆర్‌టీలకు రూ.18వేలు, పీజీసీఆర్ టీకి రూ.23వేల వేతనం ఉంటుందని తెలిపారు.

బూర్జువా పార్టీలను నిలదీయాలి

కమ్యూనిస్టులు పోరాట శక్తిని పెంచుకోవాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు జి నాగయ్య

ముగిసిన ములుగు జిల్లా మహాసభలు

నవతెలంగాణ-ఏటూర్ నాగారం (ఐటీడీఏ)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ఎదిరించడానికి కమ్యూనిస్టులు పోరాడే శక్తిని రెట్టింపు చేసుకోవాలని సీపీఐ(ఎం) కమిటీ సభ్యుడు జి నాగయ్య అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన రెండో రోజు మహాసభలో ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, బచ్చలి సౌమ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగయ్య పాల్గొని మాట్లాడారు. మతోన్మాద ప్రభుత్వమైన బీజేపీ రాజ్యాంగంలోని మూల స్తంభాలైన లౌకికవాదం ఆర్థిక స్వాలంబనను దెబ్బ తిస్తూ మత ప్రాతిపదిక మీద దేశంలో విభజన తెచ్చి ప్రశ్నించే కమ్యూనిస్టులపై దాడి చేపిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి వారి సంపాదన పెంచుతూ పేదలపై నిత్యవసర వస్తువుల ధరలను పెంచి పేద ప్రజలను నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎదురు తిరిగిన పేద ప్రజలపై లాఠీ చార్జ్ చేపిస్తూ మహిళలను అతి కిరాతకంగా హింసిస్తూ భారతదేశ పరిస్థితిని విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన పార్టీకి ప్రజలు సహకరిస్తే రానున్న రోజుల్లో ప్రజలకు మనుగడ లేకుండా పోతుందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే పేదరిక నిర్మూలన చేస్తానని పేదవాళ్లకు వారి బ్యాంకు ఖాతాలో 15వేల రూపాయలు జమ చేస్తానని హామీ ఇచ్చినా ఇప్పటికి ఒకరికి కూడా డబ్బులు అకౌంట్లో పడలేదు అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. ప్రతి పేదవాడికి ఇ ళ్లే ఉంటే ఇళ్ళ కోసం పేదవాళ్లు వస్త్ర వాజేడు మంగపేట ఇలా రాష్ట్రంలోని ఆయ మండలాల్లో గుడిసెల కోసం ఎందుకు పోరాటం చేస్తున్నారో మోడీ తెలపాలన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అది పేదవాళ్లకు ఇస్తే ఇల్లు కట్టుకుంటారని సూచించగా, విలువైన భూములను ఇవ్వడం కుదరదని చెప్పి అమ్మకానికి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన సంవత్సరం కావస్తున్న 6 గ్యారంటీలు 420సమస్యల మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసి, ఆడవాళ్లకు బస్సు సౌకర్యం తప్ప ఏ పథకం కూడా అమలు చేయలేదని ఆరోపించారు. పోడు భూముల సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని, ఏ ప్రభుత్వాలు కూడా పోడు భూములకు హక్కు పత్రాలుగాని, పట్టా బుక్కులు గాని ఇవ్వడం లేదన్నారు. రైతులను పట్టాలు కల్పించకుండా నిరాశనిస్పహలకు గురిచేసి ఆ భూములు లాక్కోవాలని ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వీరపనేని రామదాసును ఆదర్శంగా తీసుకోవాలి


సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి



జీవితమంటే ఉద్యమం ఉద్యమం అంటే జీవితంలాగా బడుగు బలహీనుల కోసం అనార్థులు అనాథల కోసం అహర్నిశలు శ్రమించిన అపూర్వ ప్రజా సేవకుడు వీరపనేని రామదాసు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. తన జీవితాన్ని అహర్నిశలు పార్టీ కోసం కృషి చేస్తూ 8 దశాబ్దాలుగా అలుపెరగని సూర్యునిగా ఖ్యాతిగాడించారని అన్నారు. ఎందరో దేశభక్తులు పార్టీల కఠితంగా జైలు శిక్షలు అనుభవించగా మహాత్మ గాంధీ గారి పిలుపునిందుకొని బ్రిటిష్ వారికి ఎదురు తిరిగాడు అన్నారు. శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలలో 200మంది కమ్యూనిస్టు సానుభూతిపరులు కూడా ఉండగా వారిని విడిపించడానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం పుచ్చంపల్లి సుందరయ్య గారితో స్నేహం పెరిగి గ్రామ గ్రామాన జిల్లాల వారీగా పార్టీ బలోపేతం కోసం కషి చేస్తూ పార్టీకే గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అని తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌లుగా నిలబడి గెలవాలి

బండారి రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యుడు



రానున్న స్థానిక ఎన్నికల్లో సీపీఐ(ఎం) నుండి అభ్యర్థులుగా నిలబడి సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, వార్డు మెంబర్లుగా గెలవాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవికుమార్ పిలుపు నిచ్చారు. పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని సూచించారు. బూర్జువా పార్టీలు కల్పించే డబ్బు మద్యానికి ప్రజలు లొంగకుండా మన పార్టీ నిజాయితీని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ములుగు జిల్లా అంటే ఆదివాసీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలని అలాంటి ప్రాంతాల్లో ఆదివాసీల గుడాలపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి బి రెడ్డి సాంబశివ ఎండి దావుద్ చిట్టిబాబు రమేష్ వాసులతో పాటు నాయకులు గఫూర్ కుమ్మరి శ్రీను చిటపట రమేష్ యాకూబ్ అల్వాల్ ఐలయ్య కావేరి సుధాకర్ దుగ్గి చిరంజీవి గొంది రాజేష్ సోమ మల్లారెడ్డి తీగల ఆగిరెడ్డి పసుల కోటయ్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం...

వివరాలను నమోదు చేయడం కీలకం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావు తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు. లబి ్ధదారులు ఇండ్ల వద్ద లేని పక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని, వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా వివరాలను సేకరించాలని, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో ఎలాంటి సమస్య తలెత్తిన సంబంధిత ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన వివరాల సేకరణ పూర్తి సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల నిర్వహణపై శిక్షణ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు



సరియైన కాలంలో పిల్లలకు టీకాలు వేయించి ఆరోగ్యవంతులుగా తయారు చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తెలిపారు. శనివారం ములుగు మెడికల్ కాలేజ్ లెక్చరర్ హాల్లో వ్యాధి నిరోధక టీకాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు హాజరై మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను వివరించి, సరియైన కాలంలో పిల్లలకు టీకాలు ఇచ్చి ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లను, సూపర్వైజర్లకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని, ఉప కేంద్రాలు నిర్దిష్టమైన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారుచేసి దానికి అనుగుణంగా టీకా ఇచ్చే ప్రదేశాలను ఎంపిక, చేసుకుని అక్కడికి లబ్ధిదారులైన పిల్లలను వారి తల్లిదండ్రులు తీసుకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించా లన్నారు. క్షయ కాలేయ పోలియో డిఫ్తీరియా కోరింత దగ్గు ధనుర్వాతం మీజిల్స్ రూబీల్ల వాంతులు విరోచనాలు నిమోనియా శ్వాస పూస సంబంధమైన వ్యాధులకు ఇచ్చే టీకాల నిల్వలను నిర్వహణను, రిపోర్టుల తయారీల గురించి రాష్ట్రం నుంచి వచ్చిన డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్ డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ డేవిడ్ డాక్టర్ అతుల్ వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ , జిల్లా తల్లి ఆరోగ్యము, పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, ఇంచార్జ్ డెమో సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, జిల్లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మల్లయ్య కుటుంబాకి అండగా కాంగ్రెస్

మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గాంధీనగర్ గ్రామానికి చెందిన కొరిమిళ్ల మల్లయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. శనివారం వెంకటకష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి రూ.4వేల ఆర్థిక సహాయం అందజేశారు. మతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, కొంపెల్లి శ్రీను, భూక్యా, గాంధీనగర్ మాజీ సర్పంచ్ భూక్యా సుక్య, భూక్యా బాలు, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.



బాల్య మిత్రుడికి తోటి స్నేహితుల చేయూత

నవతెలంగాణ-గోవిందరావుపేట

35ఏండ్ల క్రితం తమతో చదువుకున్న మిత్రుడు పూర్ణచందర్‌రావు కోటగడ్డ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని శనివారం (1988-89) పసరలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు రూ.15వేలు నగదు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి వేంకటేశ్వర్లు, పల్లపు వెంకన్న, రెడ్డీ కరుణాకర్ రెడ్డి, కూర రాజేంద్ర ప్రసాద్, బొమ్మాగాని శ్రీనివాస్, మునిగాళ్ళ ఉదయకుమార్, కొత్త సుధాకర్‌రెడ్డి, కంచర్ల కృష్ణాప్రసాద్ పాల్గొన్నారు.

నవసమాజ స్థాపనకే ప్రజానాట్య మండలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి
- పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్



నవతెలంగాణ-జనగామ

నవ సమాజ స్థాపన కోసమే ప్రజానాట్యమండలి ఆటపాట అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్‌లు అన్నారు. ఈనెల 27,28 తేదీల్లో జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీపీఐ(ఎం)జిల్లా మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు శనివారం జనగామ పట్టణంలోని బాలాజీనగర్‌లో ప్రజానాట్యమండలి జిల్లాస్థాయి శిక్షణ శిబిరాలు నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరాల్లో పాటలు,డప్పులు, కోలాటంవంటి శిక్షణ కళాకారులకు రెండురోజులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజులపాటు జరిగే ప్రజానాట్యమండలి శిక్షణశిబిరాలకు పీఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు రచయిత సాంబరాజు యాదగిరి ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో కనకారెడ్డి, వేముల ఆనంద్‌లు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు మట్టి మనుషులను ప్రజా పోరాటాలకు పీఎన్ఎం సిద్ధం చేసిందన్నారు. అలాగే దోపిడీ పీడనపై ప్రజలు తిరుగుబాటు చేసే విధంగా చైతన్యవంతమైన పాత్ర ప్రజానాట్యమండలి పోషిస్తుందన్నారు. దేశంలో దోపిడీ, పీడన అంతరాలు లేని నవ సమాజం సోషలిస్టు సమాజస్థాపన కోసం దేశంలో సీపీఐ(ఎం)పార్టీ చేస్తున్న కృషికి ప్రజానాట్యమండలి ఒక ఆయుధంలాగా పనిచేస్తుందన్నారు.

ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపోయేదాంట్లో ప్రజలకు సోషలిస్ట్ చైతన్యంకల్పించే దాంట్లో ముఖ్యమైన పాత్ర పిఎన్ఎం పోషిస్తుందన్నారు. నేడు దేశంలో బూర్జువా కళలు, సంస్కృతి దేశ ప్రజలను మూఢనమ్మకాల్లో, దోపిడీపై తిరుగుబాటు చేయకుండా టీవీలో సినిమాలు సీరియల్‌లో విష సంస్కృతిని వెదజల్లుతున్నాయన్నారు. దేశంలో విషసంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి నవ సమాజ నిర్మాణం కోసం జరుగుతున్న ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించే విధంగా ప్రజానాట్యమండలి కళాకారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగుప్రకాష్, సుంచు విజయేందర్, ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, తోటి దేవదానం, నాయకులు సుమ, లలిత,కళ్యాణి, లింగం, సురేష్ నాయక్, యాకయ్య, ఎల్లయ్య, రాజు,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుండి మల్లయ్య బహిష్కరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన సీపీఐ(ఎం)పార్టీ గ్రామనాయకుడు ఉప్పునూతల మల్లయ్యను పార్టీ నుండి బహిష్కరించినట్లు సీపీఐ(ఎం)పార్టీ మండల కార్యదర్శి గుండెబోయినరాజు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్‌లు తెలిపారు. శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారుమాట్లాడుతూ గత కొంతకాలంగా పార్టీ నిర్మాణానికి క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినందున సీపీఐ(ఎం) నుండి ఉప్పునూతుల మల్లయ్యను బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇకనుండి సీపీఐ(ఎం)కి ఎలాంటి సంబంధం ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో వేల్పుల రవి, ముక్కెర గంగరాజు , వడ్లకొండ రాజు, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శిగా కుమారస్వామి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పాకాల కుమారస్వామి నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాకాల కుమారస్వామి మాట్లాడుతూ నాపై నమ్మ కంతో నాకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని మందకృష్ణమాదిగ తీసుకునే ఏ నిర్ణయంకైనా కట్టుబడి పనిచేస్తానన్నారు. జాతి ఆశయం కోసం అభ్యున్నతి, ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన చల్ల ప్రమీల అనారోగ్యంతో ఆర్‌వీఎం ఆసుత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబానికి సాయం చేసినందుకు కుటుంబ సభ్యులు శివకుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్గా సిద్దిరాములు, చెవిటి శ్రీకాంత్, కుందారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌కు మెపా రాష్ట్ర కమిటీ పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని కంటాత్మకూరుకు చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ తల్లి ఉపేంద్ర మృతిచెందగా విషయం తెలుసుకున్న (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శనివారం అశోక్, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్, తాళ్ల రవీందర్ ముదిరాజ్, డా.ఈర్ల రాకేష్ ముదిరాజ్ లతో పాటు ముదిరాజ్ కుల బంధువులు పాల్గొన్నారు.

మాధవ్ బాగ్ ఆయుర్వేదిక్ స్పెషాలిటీ క్లినిక్ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మధుమేహముక్త భారత నిర్మాణంలో భాగంగా స్థానిక మాధవ్ బాగ్ ఆయు ర్వేదిక్ స్పెషాలిటీ క్లినిక్ వారిఆధ్వర్యంలో డయాబెటిస్ రివర్సల్ లేదా పూర్తిగా తగ్గించుకునే విషయంపై ఒక్కరోజు అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శనివారం హనుమకొండలో ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేషంట్ కేర్ కార్తీక్, డాక్టర్ గాయత్రి డి.ఎం.ఎస్ వారు మాట్లాడుతూ భారతదేశంలో 360 పైగా మాధవ్ బాగ్ క్లినిక్స్ ఉన్నాయి. ఈ మాధవ్ బాగ్ సంస్థ యొక్క చీఫ్ మెడికల్ ఆఫీసర్ భారత దేశ సుప్రసిద్ధ ఆయుర్వేద డయాబెటిస్ రివర్సల్ ఉద్యోగ నిపుణులు అయినటువంటి డాక్టర్ గురుదత్త ఆనంద్ అమీన్ ముంబై వారు ఈ శిబిరంలో పాల్గొని రోగులకు అవగాహన సదస్సును నిర్వహిస్తారు. ఈ శిబిరంలో మధుమేహం ఉన్నవారు మధుమేహంతో పాటుగా హార్ట్ బ్లాక్ జేస్ ఇతర హెల్త్ ప్రాబ్లమ్స్ ఉన్నవారు ప్రీ డయాబెటిక్ ఎవరైతే మధుమేహాన్ని తగ్గించుకోవడానికి అధికంగా మందులు వాడుతున్నారు యువకులు ఆకస్మికంగా ఎవరైతే బరువు తగ్గుతున్నారు అత్యధికంగా ఇన్సులిన్ తెరపి మీద ఉన్నవారు మధుమేహం వలన కంటి సమస్యలు కిడ్స్ సమస్యలు మొదలైనవి వచ్చినవారు మధుమేహం వలన అరచేతి అరికాళ్ళ మంటలు బలహీనంగా ఉన్నవారు ఈ శిబిరంలో పాల్గొని డాక్టర్ సంప్రదించవచ్చు, స్థలం, సామ జగన్మోహన స్మారక భవనం ఏబీవీపీ, హనుమకొండ ప్రెస్ క్లబ్ పక్కన హనంకొండ డిసెంబర్ 9న ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు 9160033366, 9948001012. సంప్రదించవలసిన రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

ఉపాధిహామీ పనుల్లో అవకతవకలపై ఆగ్రహం

- రూ.4,19,347 రికవరీకి ఆదేశం
- అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల పరిధిలోని గ్రామాలలో 2023-2024 సంవత్సరంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత పది రోజులుగా సామాజిక తనిఖీ బందం సభ్యులు గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించి నివేదికను అందజేయడంతో ఆధ్వర్యంలో అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. మండల మొత్తం రూ.4,19,347 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి పనుల్లో రికార్డులు సరిగా నిర్వహించినందున ఈసీ,కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు,పంచాయతీ కార్యదర్శులకు జరిమానా, రూ.419347 పనుల్లో అవకతవకలు జరగడంతో రూ.419347లు రికవరీ చేయడం జరుగుతుందని, వీరితోపాటు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందనిఅడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు.

ప్రతిభని గుర్తించేందుకే క్రీడా పోటీలు : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

- ప్రారంభమైన సీఎంకప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-జనగామ

గ్రామీణస్థాయి క్రీడాకారుల్లో ఉండే ప్రతిభ ని గుర్తించి ప్రోత్సాహం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. శనివారం నుంచి ప్రారంభం అయిన సీఎం కప్ పోటీల సందర్భంగా మున్సిపల్ పరిధిలో ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి మొదలైన సీఎంకప్ పోటీల్లో నిర్వహించే అన్ని క్రీడల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చూపించి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని, అక్కడ కూడా వివిధ పోటీలలో గెలిచి జిల్లాకి మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈరోజు నుండి రేపటి వరకు గ్రామ పంచాయతీల్లో, 10 నుంచి 12వ తేదీల్లో మండలాల్లో, 7 నుంచి 9 మునిసిపాలిటీలో, 16 నుంచి 21వ తేదీల్లో జిల్లా స్థాయిలో, 27 నుంచి జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పోటీల్లో రన్నింగ్, లాంగ్‌జంప్, యోగ, ఫుట్‌బాల్, బాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్ బాల్, ఖోఖో, కబడ్డీ, స్విమ్మింగ్, చెస్, జుడో క్రీడలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

క్రీడాకారులకు ఈ పోటీలు మంచి అవకాశం అని ఒకటో, రెండో క్రీడలకే పరిమితం కాకుండా ప్రతీ ఆటలలో పాల్గొని తమ ప్రతిభని చూపెట్టాలన్నారు. అలాగే పోటిల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరికి పార్టీసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని వివిధ సందర్భాలలో విద్యార్థులకు ఈ సర్టిఫికెట్ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. గ్రామీణ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి కాసేపు వారి ఆట తీరును వీక్షించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రౌండ్‌ని ఎప్పటికప్పుడు నున్నగా చేయాలనీ అలాగే మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : కడియం

నవతెలంగాణ-జఫర్‌గడ్



ప్రజాసంక్షేమ, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో రూ.20 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, మాచిరెడ్డిగూడెం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.20 లక్షలతో మండలంలో తీగారంలో గ్రామ పంచాయతీ భవనం, రూ.18లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మండల కేంద్రంలో సిసి రోడ్ పను లకు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతీగ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కతనిశ్చయముతో ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ హాయంలో చేసినరోడ్లఅభివృద్ధిశంకుస్థాపనలకే పరిమిత మైందని విమర్శించారు. నియోజకవర్గ రోడ్ల నిమిత్తం మరిన్ని నిధులు తీసుకొచ్చి ఎక్కడ కూడా రోడ్ల ఇబ్బందులు లేకుండా సస్యశ్యామలం చేస్తానన్నారు. త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పు లకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు కడుతూనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు 25లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల పంటలరుణం మాఫీచేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 55 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేసి అండగా నిలిచిం దన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఒక్క చుక్కనీరు కూడా ఎత్తిపోయే లేదన్నారు. అయినప్పటికీ రికార్డు స్థాయిలో 66 లక్షల 70 వేల ఎకరాల వరి సాగు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కోటియాభై లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి చేయడం జరిగిందన్నారు.ఓవైపు ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న రాష్ట్రప్రభుత్వం రైతులకు పండించిన సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు గత పదేళ్లుగా తెలంగాణకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రైతులకు కేవలం రూ.1లక్ష రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీచేసిందని తెలిపారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీజేపీ, బీఆర్ ఎస్‌లు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని ప్రజలు గమనించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కర్నాకర్ రావు, మార్కెట్ వైస్‌చైర్మన్ ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ భూక్య సురేష్, కిసాన్ సెల్ జిల్లా కో-ఆర్డినేటర్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జయపాల్ రెడ్డి, సింగపురంఅశోక్, కలకోట అనిల్, మంచాల అనిల్, యూత్ మండల అధ్యక్షులు తాటికాయల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-దేవరుప్పుల

గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండల విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధంచేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చారని తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం దష్టి పెట్టిందన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితేచర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

విద్యుత్ శాఖ సమీక్షలో జనగామ డిఈ లక్ష్మీనారాయణ, టెక్నికల్ డిఈ గణేష్, ఏడిఈ అనిల్‌కుమార్, దేవరుప్పుల ఏఈ నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లా శ్రీరాం, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ



రాష్ట్రంలోని శ్రీ చైతన్య నారాయణ తదితర కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలలో వరుస విద్యార్థుల ఆత్మహత్యలు పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నారయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి అని, కార్పోరేట్ విద్యాసంస్థలతో ఇంటర్ బోర్డు అధికారుల మిలాఖత్ ఏంటో బహిరంగ పరచాలన్నారు. ఈ వరుససంఘటనలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంస్థలపై విజిలెన్స్ దాడులు నిర్వహించి అసలు విషయం ఏంటో తేల్చాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్ నారయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్న ఇంటర్ అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫీజులు వేధింపులు, ర్యాంకులు, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడి కల్గించడం, ఉదయం నుండి రాత్రి వరకు చదువులు, రివిజన్ పేరుతో ఒత్తిడి పెంచి మార్కెట్ మాయజాలం కోసం కోట్లు రూపాయలు ఫీజులను వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. వరుసగా తీవ్ర ఒత్తిడి,లెక్చరర్ వేధింపులు చేస్తున్నారని,అన్నారు. నారయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలు ఇప్పటికే పదవ తరగతి పూర్తి కానీ విద్యార్థులను రాయితీలు ఇచ్చి మరీ అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఈ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. పక్కా రాష్ట్రంలో మంత్రిగా ఉండి ,ప్రజా జీవితంలో ఉన్న మంత్రి నారాయణ తన విద్యాసంస్థలలో విద్యార్థులు చనిపోతున్న కనీసం స్పందించడం లేదని అన్నారు. తన సంస్థలలో చనిపోతున్న విద్యార్థుల మరణాలకు భాద్యత వహించి రాజీనామా చేయాలని, ఒకవేళ తను రాజీనామా చేయకుంటే చంద్రబాబు తన క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంటర్ అధికారులు తక్షణమే హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేసి అనుమతులు లేకుండా నడుస్తున్న క్యాంపస్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండానే హస్టల్స్ పెట్టి లక్షలాది రూపాయలు ఫీజులను వసూళ్లు చేస్తున్నారని ఈ ఫీజులపై తక్షణమే ఐటి దాడులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఈవో రమేష్ కు అందజేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యాకన్న, రాథోడ్, ఆర్య, కీర్తన, సోహెల్, ఆర్యన్, శ్రీనాథ్, కావ్య, శతి, స్నేహ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జనగామ

ఈనెల14న జిల్లా కేంద్రంలోని కోర్టు సముదాయంలో నిర్వహించు లోక్‌అదాలత్‌లో అధిక సమస్యలు పరిష్కారామయ్యేలా కషి చేయాలని జనగామ జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ఈనెల 14న నిర్వహించనున్న లోక్‌అదాలత్ సందర్భంగా డీసీపీబి.రాజమహేంద్రనాయక్, ఏసిపి కె.పార్థసారథి, జనగామ బార్ అసోసియేషన్ అడ్వకేట్స్, బ్యాంక్ మేనేజర్లు, బిఎస్ఎన్ఎల్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ మంది కక్షిదారులు పాల్గొనేటట్లు చూడాలని సూచించారు.వీలైనంత ఎక్కువ కేసులలో సంధికుదిరిచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. అందుకు ఆయా శాఖల అధికారులు, న్యాయవాదులు కషి చేయాలన్నారు. ఈ సందర్భంగా డిసిపి, ఏసీపీలు పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి పూర్తి సహకారం అందిస్తాన్నారు. అలాగే జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి మాట్లాడుతూ మా తరపున న్యాయవాదులు కక్షదారులను ఎక్కువ మొత్తంలో తీసుకువచ్చి కేసులు సెటిల్ చేసుకుంటాము అని అన్నారు. అలాగే బ్యాంక్అధికారులు ఇన్సూరెన్స్ వారు కూడా అదే అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ ఈ.సుచరిత, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రెవెన్యూ సంఘంతో ట్రెంగకు సంబంధం లేదు

ట్రెంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి

నవతెలంగాణ-సుబేదారి



నేడు ఏర్పడే కొత్త రెవెన్యూ సంఘం తో ట్రెంగకు సంబంధం లేదని ట్రెంగ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం 8న వేరే కొత్త రెవెన్యూ సంఘం స్థాపిస్తున్నామంటూ ఆహ్వానిస్తున్నారని ఆ నూతన సంఘానికి మనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ)సంఘాన్ని 2022 మార్చి15న రిజిస్ట్రేషన్‌చేయించామన్నారు. మనలో ఒకరిగా ఉద్యోగం చేసి తర్వాత పదోన్నతి పొంది నాయబ్ తహశీల్దారు కాగానే ఎంతో ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్నామనే అహంకారంతో కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతూ నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మననాన్ గెజిటెడ్ ఉద్యోగులపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నారు. అందుకే ఈ ఎన్నికలని గమనించాలన్నారు.

కుట్టుకోత లేని వేసెక్టమి సులభమైంది

హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి



కుట్టుకోత లేని వేసెక్టమి ఎన్ఎస్వి ఆపరేషన్ సులభమైందని, ఎలాంటి అపోహలకు లోను కాకుండా పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కు ముందుకురావాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. వేసక్టమీ అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవంలో భాగంగా శనివారం హసన్‌పర్తి పీహెచ్‌సీలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పురుషులకు కోతకుట్టు లేని ఎన్ఎస్వి ఆపరేషన్ చాలా తేలికనైనదని ఆపరేషన్ ముందుకు రావడం భర్తగా బాధ్యత అని ఆయన అన్నారు. ఈ శిబిరంలో 32మంది పురుషులకు కోతాకుట్టులేని వ్యాసెక్టమి ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎండి.యాకుబ్ పాషా, మాతాశిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ భార్గవ, డాక్టర్ భరత్ రెడ్డి, జిల్లా మాస్‌మీడియా అధికారి అశోక్‌రెడ్డి, ఎస్ఓ ప్రసన్నకుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టీ.మాధవరెడ్డి, పిహెచ్ఎన్ మెరీనా, హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ లచ్చు,రూతమ, హెల్త్ అసిస్టెంట్లు సంతోష్, నాగయ్య, స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

పులుకుర్తిలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-దామెర

మండలంలోని పులుకుర్తిలో సీఎంకప్ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల పోటీలను ముఖ్యఅతిథిగా గ్రామపంచాయతీ కార్యదర్శి అర్షమ్ శీను పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా శీను మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూరాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జమ్ము నాయక్, పిఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ గన్ను సరస్వతి వెంకటేశ్వర్లు, పిఈటి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-ఐనవోలు



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందున పంథిని గ్రామవెలమ కులస్తులు ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో వెల మ సంఘం అధ్యక్షులు అన్నమనేని రంగారావు, ప్రతినిధులు అన్నమనేని అప్పారావు, గుజ్జ గోపాల్‌రావు, పానుగోటి భాస్కర్‌రావు, అన్నమనేని సుధా కర్ రావు, అన్నమనేని రాజేశ్వర్‌రావు, మాదారపు రవీందర్ రావు, సుంచికాల రవీందర్ రావు, అన్నమనేని దేవేందర్ రావు, గుజ్జ రాజేశ్వర్‌రావు, అన్నమనేని రాజేష్, పసుపుల్ల రఘు, దుగ్యాల తరుణ్‌లు ఫిర్యాదు చేయడం జరిగింది.

క్రీడాకారులకు జెర్సీల పంపిణీ



హనుమకొండ చౌరస్తా : హన్మకొండ లోని విలియం కేరి బాప్టిస్ట్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకి ఎన్నికైన సందర్భంగా పాఠశాల తరుపున మరెన్నో పోటీలలో పాల్గొని పాఠశాల పేరు ప్రతిష్టలు ఉన్నత స్థాయికి చేర్చాలని పాఠశాల ఇన్చార్జ్ కె.విద్యాకర్, ప్రిన్సిపాల్ టి.యం ప్రభాకర్ విద్యార్థులకు జెర్సిని బహుకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని వారికి కావాలసిన శిక్షణఇచ్చి వారిని విజయతీరాలకు చేర్చాలని పీడీ పోతుల ప్రవీణ్‌కుమార్‌ని కోరారు.

నవతెలంగాణ

5

మహబూబాబాద్

ఆదివారం డిసెంబర్ 08, 2024 www.navatelangana.com



మండలంలో ఎమ్మెల్యే కోరం సుడిగాలి పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఏజెన్సీ ప్రాంతంలో శనివారం సుడిగాలి పర్యటన చేశారు. తొలుత విజయోత్సవ సంబరాల్లో భాగంగా కొత్తపేట, గంధంపల్లి జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా నియమించిన అన్నీ శాఖల ప్రభుత్వ ఉద్యోగస్తులందరిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మండలంలోని నారాయణపురం, కంబాలపల్లి, భీమ్లాతండ, బీరోనిమడవ, గంధంపల్లి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి, కోటగడ్డలో గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోయగూడెం గ్రామంలో అంగన్‌వాడీ పిల్లలకు నూతన కలర్స్‌తో చదువుకోవడానికి అనుగుణంగా తీర్చిదిద్దిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే నూతన స్కూల్ యూనిఫామ్ అందజేశారు. అదే గ్రామానికి చెందిన మోకాళ్ళ గణేష్ అనారోగ్యానికి గురయ్యాడని తెలుసుకొని పరామర్శించారు. కస్తూరినగరం గ్రామానికి చెందిన బాదావత్ మన్ని అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన కుక్కమూడి సురేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అతని మరణానికి కారణమైన ప్రతి ఒక్కరి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం గంధంపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఉపేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గంధంపల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, చాగర్లమూడి భాస్కర్, తెల్లం భిక్షం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏవో, ఏఈ, ఎంఈఓ, నాయకులు సనప సోమేష్, రాసమల్ల నాగేశ్వరరావు, వడ్లమూడి సురేష్, తమ్మిశెట్టి వెంకటపతి, మోహన్‌జీ, మండ నాగరాజు, తొట్టి కృష్ణ, మంగీలాల్, పోలబోయిన వెంకటేశ్వర్లు, బొమ్మకంటి రాంబాబు, బరిగల ఉపేందర్, కొల్లిపాక రవి, చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆసత్రిలో మైత్రీ ట్రాన్స్ క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రి నందు ట్రాన్స్ జెండర్ల కోసం మైత్రి ట్రాన్స్ క్లినిక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గురువారం ట్రాంజెండర్స్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉపయోగించుకోవాలని, వారికి సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరాలన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న ఆర్ఎంఓ జగదీష్, ట్రాన్స్ జెండర్ జిల్లా అధ్యక్షులు వర్షా, ఉపాధ్యక్షులు హరిణి, పావని, వాహిని, స్వప్నలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

మహబూబాబాద్ పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్, జామాండ్లపల్లి నడివాడ అంగన్‌వాడీ సెంటర్‌లను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ప్రారంభించారు. అలాగే అంగన్‌వాడీ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డీడబ్ల్యు ధనమ్మ, సీడీపీవో శిరీషలు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలి

ఎస్ఎఫ్ఐ కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

నవతెలంగాణ-కురవి



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శనివారం కురవి మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ విజిట్ చేయడానికి వచ్చిన సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో డీఈవో రవీందర్‌రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ కురవి మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద పెండింగ్లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయాలని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ విజిట్ చేయాలని అదే విధంగా పిల్లలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్, కార్తీక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కురవి



మండలాల్లో ఉన్న పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని డీఈవో రవీందర్‌కి శనివారం వినతి పత్రం అందజేశారు. మండలంలో ఉన్న పాఠశాలల్లో కనీసం తాగునీరులేదని, మధ్యాహ్నం భోజనం అమలు కావడం లేదని, మెనూపాటించడం లేదని, ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పకడ్బందీగా అమలుచేస్తున్నామని లెక్కలు చెబుతున్నాయని కాని కురవి మండలంలో మాత్రం మధ్యాహ్నం భోజనంలేదు, మెనూ లేదు, కొన్ని పాఠశాలలో బలవంతంగా మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్నారు, కొన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనమే లేదు తండాలలో ఉన్నస్కూళ్లలో వంతులువారిగా టీచర్లు బడికి వెళ్లకుండా ఎగ్గొడుతున్నారని వారన్నారు, మండలంలో డీఈవో ప్రత్యేకంగా దృష్టి పెట్టి తండాలలో ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ అన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం కురవి మండల అధ్యక్షులు భానుతు దేవానాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తెచ్చేందుకే సీఎం కప్ పోటీలు

డీటీ ఆకుల రవి

నవతెలంగాణ-ఇనుగుర్తి



గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తుందని డిప్యూటీ తహసిల్దార్ ఆకుల రవి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడా పోటీలను శనివారం డీటీరవి, ఎంఈఓ జే.రూపారాణిలు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు ప్రాక్టీస్ చేసేందుకు క్రీడా ప్రాంగణాలు ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు ఆటలు ఆడారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్, గురుకులం ప్రిన్సిపాల్ జయశ్రీ, వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, కొట్టం మహేందర్, గంజి రాజేందర్‌రెడ్డి, చిన్నాల కట్టయ్య, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రణయ్, కూటికంటి కిరణ్, మధు, ఐలయ్య, గ్రామీణ క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో క్రీడలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-గార్ల:



గ్రామీణ స్థాయిలలో క్రీడ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని డిప్యూటీ తహశీల్దారు సుధాకర్, ఎంపీడీవో మంగమ్మ, ఎంఈవో వీరభద్రరావులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడా పోటీలను శనివారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలలో క్రీడాకారులు స్నేహపూర్వకంగా జరుపుకొని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ.కిషన్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..

నవతెలంగాణ -మరిపెడ



మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో కలిసి అభివృద్ధికి కషి చేయాలని ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మరిపెడ పురపాలక సంఘం వార్డు కౌన్సిల్ సభ్యుల సమావేశం చైర్మన్ గుగులోతు సింధూర అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా రామచంద్రునాయక్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్‌లో 13 అంశాలపై సభ ఆమోదానికి సభ్యుల ముందు ప్రవేశపెట్టగా చేయని పనులకు బిల్లులు ఎందుకు ఆమోదం తెలపాలని వార్డు కౌన్సిలర్లు ఎడెల్లి పరశురాములు, కిషన్‌నాయక్ , బయ్య భిక్షం, కౌసల్య తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు కౌన్సిలర్లు చేసిన పనులకు బిల్లులు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా రూ.ఐదు లక్షల 78 వేలు ఖర్చయినట్లు అధికారులు ప్రకటించగా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేగాక బతుకమ్మ ఘాటు ఏర్పాటు కోసం రూ.ఐదు లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు ప్రకటించారు. దీనిపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా, ఈ బిల్లులను ఆపాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. వార్డులలో వార్డు కౌన్సిలర్లు చేసిన పనులను కూడా పరిశీలించాలని దాని తర్వాతనే బిల్లులు ఇవ్వాలని చైర్మన్ సభ్యుల ముందు తెలుపగా సభ గరంగరంగా మారింది. చైర్మన్ కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం జరిగింది. ఈసందర్భంగారామచంద్రునాయక్ స్పందిస్తూ గత నాలుగు సంవత్సరాలుగా పరిపాలన పూర్తి చేసుకొని చివరి దశలో కారాలు మీరాలు దువ్వుకోవడం సరైనది కాదని, కోడిగుడ్డుపై ఈకలు పీకితే ఎలా అంటూ రామచంద్రునాయక్ కౌన్సిలర్లకు సెటిర్లు విసిరారు. మున్సిపాలిటీకి నిధుల కొరత ఉందని, మున్సిపాలిటీకి మరిన్ని నిధులు రావడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. ఏదేమైనా సమన్వయంతో పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీకి రెండు ట్రాక్టర్లు అవసరం ఉందని అధికారులు తెలిపారు. జేసీబీ, డోజర్ల పేరుతో విపరీతమైన ఖర్చు పెరుగుతుందని ఖర్చును నివారించాలంటే వాటిని కొనుగోలు చేయాలని సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రేఖ, లలిత, వెంకటేశ్వర్లు, పానుగోతు సుజాత వెంకన్న, బోడ పద్మ, గూగులోతు కౌసల్య గణేష్, ఖైరన్, బి.హుస్సేన్, ఎడెల్లి పరశురాములు, కిషన్‌నాయక్, ఊరుకొండ శ్రీనివాస్, మక్బుద్, ఎలక్ట్రిసిటీ ఏఈ, పావని, మున్సిపాలిటీ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

నేడు మరిపెడకు ఇద్దరు మంత్రులు రాక..

ప్రభుత్వ విప్, డాక్టర్ రామచంద్రునాయక్

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ, కురవిలో జరిగే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఇద్దరు మంత్రులు ఆదివారం హాజరు కానున్నట్లు ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ వెల్లడించారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో కురవి మండలం కందికొండ దగ్గర ఇంటిగ్రేటెడ్ కేజీ టూ పీజీ పాఠశాల, అట్లాగే మరిపెడ పట్టణ కేంద్రంలోని మంచినీటి పథకం శంకుస్థాపన, అమ్మ క్యాంటీన్, అబ్బాయిపాలెంలో నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవం తదితర అభివృద్ధి పనులకు రెవెన్యూ, పౌర సమాచార శాఖ, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, గిరిజన, శిశు సంక్షేమ అభివృద్ధి శాశా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్‌కే.తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోతురామ్ లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కే.అఫ్జల్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గుగులోతు రవి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, నాయకులు అప్సర్, తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగి ఉండాలి..

ఇటీవల యూత్ కాంగ్రెస్ కమిటీకి నూతన సభ్యులను ఎన్నుకున్న సందర్భంగా యూత్ కాంగ్రెస్‌కు ఎన్నికైన యువకులు క్రమశిక్షణతో పార్టీకి లోబడి పని చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా రామచంద్రునాయక్ కలిశారు. ఈసందర్భంగా రామచంద్రునాయక్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్, మండల అధ్యక్షులు బానోతు నరేష్ నాయక్, ఉపాధ్యక్షులు జాటోతు సురేష్ నాయక్, అనిల్, వేకనంద, అఖిల్, నరేందర్, వెంకట సాయి,తోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సంత వెనకవైపు రహదారి ఏర్పాటు చేయాలి..

వామపక్ష పార్టీలు డిమాండ్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సంతకు వెనకవైపు ఉన్న రోడ్డు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) సిపిఐ, వామపక్ష పార్టీలు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్‌ను కోరారు. శనివారం స్థానిక గెస్ట్ హౌస్‌లో వామపక్ష నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంగడికి పడమర దిక్కు ఉన్న రోడ్డును బ్లాక్ చేశారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈరోడ్డు మూసివేయడంతో అంగడి రోడ్డు నిరంతరం రద్దీగా ఉంటుందన్నారు. వెనకవైపు దారి ఓపెన్ చేయటం వల్ల వాహనాల దారులకు సంతకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, సోమన్న, రమేష్, తదితరులు ఉన్నారు.



పెండింగ్ జీతాలు చెల్లించాలని వినతి

మరిపెడ మండల కేంద్రంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి గత రెండు సంవత్సరాల నుండి వేతనాలు రాక సిబ్బంది ఇబ్బంది పడుతున్నామని వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్‌ను కోరారు. శనివారం మరిపెడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఆయనను కార్మికులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బిల్లులు చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గుడెల్లి మంగమ్మ, భాష్పాంగు లచ్చమ్మ జినక అంజిత, కందుల జయమ్మ, కొమ్ము మంగమ్మ, బానోతు అమ్మిలు ఉన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ- తొర్రూరు





మున్సిపాలిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రణాళి కలు సిద్ధం చేసిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. శనివారం తొర్రూర్ మున్సిపాలిటీలోని పదవ వార్డులో టీయూఎఫ్ ఐడీసీ నిధులు రూ.15 లక్షలు మంజూరైన గ్రావెల్ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మున్సిపాలిటీల్లోని అన్నివార్డులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, గంజి విజయపాల్‌రెడ్డి, బాపురెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రవణ్, అచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, దొంగరి రేవతి శంకర్, వెంకటాచారి, కిషన్ యాదవ్, గుండాల నరసయ్య, సురేష్‌లు పాల్గొన్నారు.

గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

రాష్ట్రంలోని గీతా కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో టీయూఎఫ్ ఐడీసీ ద్వారా మంజూరి అయిన రూ.15 లక్షల నిధులతో నూతన గౌడ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమన్నారు. గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, తొర్రూర్ మున్సిపాలిటీనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, నాయకులు పెద్దగాని సోమన్న, గంజి విజయపాల్ రెడ్డి, బాపురెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రవణ్, అచ్చిరెడ్డి, దొంగరి శంకర్, వెంకటాచారి, గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.



బహుజన హక్కుల కోసం పోరాడిన సోమశేఖర్

సోమశేఖర్ స్థూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర:

బహుజన హక్కుల కోసం పోరాడిన గొప్ప ఉద్యమ నేత జలగం సోమశేఖర్ అని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నాయకులు బుద్ధ భిక్షమయ్య, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు అన్నారు. కామ్రేడ్ జలగం సోమశేఖర్ స్తూపాన్ని మండలంలోని చిన్నవంగర గ్రామంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నేతగా, దళిత పీడిత, కార్మిక, కర్షక, విద్యార్థుల హక్కుల సాధనకై పోరాడిన గొప్ప ఉద్యమ నాయకుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తొర్రూర్ మంగళపల్లి సబిత శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు ఎర్ర సబితా వెంకన్న, ఈదురు రాజేశ్వరి ఐలయ్య, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సోమారపు ఐలయ్య, గ్రామ మాజీ ఎంపీటీసీ సౌజన్య నగేష్, బందు నారాయణ, అందె యాకయ్య, ఎడెల్లి సోమశేఖర్, సిరి శ్రీనివాస్, స్కైలాబ్ బాబు, కుటుంబ సభ్యులు తల్లి లక్ష్మి, భార్య సునీత, సోదరుడు జలగం చంద్రశేఖర్ నాగమణి, సోదరి ఉపేంద్ర, కుమారులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్ళాలి: ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



విధి నిర్వహణలో ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. శనివారం గ్రూప్-4లో సెలెక్ట్ అయినా ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్. మహబూబాబాద్ జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లా కు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం రిపోర్ట్ చేశారు. అయితే ఇందులో 13 మంది గ్రూప్-4 పోటీ పరీక్ష రాసి సెలెక్ట్ అయ్యారు. వారు మహబూబాబాద్ జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒకసారి ఉద్యోగం వచ్చాక అంతటితోనే ఆగిపోకూడదని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇంకా పై స్థాయి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అనిల్, గ్రూప్-4లో సెలెక్ట్ అయినా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తోటి విద్యార్థులు వేధిస్తున్నారని విద్యార్థి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఈసం రిత్విక్ శనివారం ఉదయం ఎలర్జీ లోషన్ తాగి ఆత్మహత్యాయత్నాన్ని పాల్పడ్డ సంఘటన చోటు చేసుకుంది. వెంటనే హడావుడిగా గూడూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అదే పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులు వేధిస్తున్నారని రిత్విక్ ఆరోపించారు. పలుమార్లు విద్యార్థులు వేధిస్తున్నారని స్థానిక హాస్టల్ నిర్వాహకులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని విద్యార్థి ఆరోపించారు. మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తరలించారు. ఈసంఘటనపై పోలీసులు ఆరా తీశారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం





ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ నందు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్‌ముఖ్య అతిథిగా పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ మహిళలను సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈమహిళా శక్తి క్యాంటీన్‌లు దోహద పడుతాయన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల, మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహకులు స్ఫూర్తి గ్రామైక్య సంఘంలోని రాఘవేంద్ర, శిరిడి సాయి మహిళా సంఘాల సభ్యులు జినుకల సునీత , పింగిలి జ్యోతి పింగిలి స్వాతి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, బండారు దయాకర్, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, వేముల శ్రీనివాస్‌రెడ్డి, ఐకెపి ఏపీఎం రాజీవ్, సీసీలు శ్రీనివాస్, పరుశురాం, వెంకటనారాయణ, వెంకటరమణ, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డ్ మెంబర్లు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడలు ప్రారంభం

కేసముద్రం మండల కేంద్రంలో అమీనాపురం గ్రామంలో ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలు, సీఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడలను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7 నుండి జనవరి 2 వరకు సీఎం కప్ క్రీడోత్సవాలు జరుగనున్నాయని, గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహం కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బండారి వెంకన్న, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, బండారి దయాకర్, ఆమీనాపురం గ్రామ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపిక

మున్సిపల్ కమిషనర్, క్రీడల నిర్వహణ కన్వీనర్ శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 9 సోమవారం సీఎం కప్ తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడా అంశాలలో క్రీడాకారుల ఎంపిక నిర్వహించబడుతుందని తొరూరు మున్సిపల్ కమిషనర్, క్రీడల నిర్వహణ కన్వీనర్ శాంతికుమార్ తెలిపారు. కావున మున్సిపాలిటీ పరిధిలోని పురుషులు, మహిళలు ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈక్రీడల నిర్వహణను స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్‌రెడ్డి నిర్వహణ బాధ్యులుగా ఉంటారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికైన క్రీడాకారులు 10, 11, 12 డిసెంబర్ 2024న జరిగే మండల స్థాయి క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని రాపల్లికోటలో శనివారం సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సూరారం క్లస్టర్ వ్యవసాయ శాఖ ఏఈఓ రచన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్ల గట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ భట్టి శ్రీశైలం, నాయకులు కాట్రేవుల నవీన్, బొగ్గుల చంద్రయ్య, గుండాల నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను ప్రారంభించిన 'ముంజాల'

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరాహార దీక్షను ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతిగౌడ్ రెండో రోజు దీక్షలను ప్రారంభించారు. అనంతరం నిరాహార దీక్షలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతిగౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యలపై దీక్షలు కొనసాగించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. కనీసం మనిషి ఉండడానికి సొంత ఇల్లు, నీటి సౌకర్యం, విద్య వైద్య సామాన్య ప్రజలకు అందుబాటులోకి ఉండాలని ఆయన అన్నారు. కుటుంబానికి ఒక ఎకరం కేటాయించాలని, నీటి సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని, ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మనోహర్ రాజ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి సమావేశపు హాలులో ఇంది రమ్మ మొబైల్ యాప్ వినియోగం, సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా లబ్ధిదారుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, కార్యదర్శులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మొబైల్ యాప్‌ను వినియోగిస్తూ క్షేత్ర స్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్‌లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఈ అవగాహన సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, ఆర్డిఓ మంగిలాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

జిల్లా యువజన, క్రీడా అధికారి సిహెచ్ రఘు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా లోని ప్రతి గ్రామ పంచాయతీలో పండుగ వాతా వరణంలో శనివారం సీఎం కప్ 2024 క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించడం జరిగిందని జిల్లా యువజన, క్రీడా అధికారి సిహెచ్ రఘు తెలిపారు. చెల్పూర్ పెద్దాపూర్ ఘనపూర్ గ్రామాల్లో గ్రామస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని వివిధ పాఠశాలలో సీఎం కప్-2024 పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలో పండుగ వాతావరణంలా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన, క్రీడా అధికారి సీహెచ్ రఘు హాజరయ్యారు. జిల్లాలోని చెల్పూర్ పెద్దాపూర్ గణపురం గ్రామాల్లో గ్రామస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.

చిట్యాల : మండల కేంద్రంలో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి ప్రారంభించారు. చిట్యాల పాఠశాలలో నిర్వహించిన క్రీడల క్రీడల్లో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలలో 250మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ యోగ జూనియర్ సీనియర్ కేటగిరీలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసికంగా దోహదపడతాయని అన్నారు. క్రీడలలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి, చెట్టి భాస్కర్‌పటేల్, వెన్నెల, ఉమా, నీలిమరెడ్డి, బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్యా, కూచనపల్లి శ్రీనివాస్, సరళదేవి, ఉస్మాన్‌అలీ, విజయలక్ష్మి, రామనారాయణ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : ప్రజాపాలన వరోత్సవాల్లో భాగంగా మహదేవపూర్ గ్రామపంచాయతీ తరుపున ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సీఎం కప్-2024 కార్యక్రమంలో ఆటల పోటీలు, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి, కల్పన ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పూర్ణిమ, రమేష్, పాల్గొన్నారు.

పరిపూర్ణమైన ఓటరు జాబితా తయారు చేయాలి

ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత

ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషా మస్రత్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉందని ఎలాంటి పొరపాటుకు ఆస్కారం లేకుండా పరిపూర్ణమైన ఓటరు జాబితా తయారు చేయాలని ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషా మస్రత్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఓటరు జాబితా రూపకల్పన, ఫారం 6,7,8 పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నూతన ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపు ప్రక్రియలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మృతి చెందిన వ్యక్తుల తొలగింపులో మరణ ధ్రువీకరణ పత్రం చాలా ముఖ్యమని, నోటీస్ జారీ చేయాలని సూచించారు. నూతన ఓటర్లు నమోదు పట్ల ఆమె అభినందించారు. ప్రతి ఫైల్ జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గత నెల 9, 10, 23, 24 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరు జాబితా అందుబాటులో ఉంచడంతో పాటు నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు దరఖాస్తులు స్వీకరించామని, వచ్చిన అభ్యంతరాల దరఖాస్తులు ఈ నెల 24వ తేదీ వరకు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం బూతుస్థాయి అధికారుల రిజిస్టర్లు, బూతు స్థాయి అధికారుల మొబైల్ యాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగీలాల్, ఎన్నికల సెక్షన్ డిటీలు అబ్బాస్, ఇమామ్, అన్ని మండలాల తహసిల్దారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నతంగా ఎదగాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 7వ రోజు జిల్లా కేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, డీఈఓ రాజేందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. శాస్త్రీయ దక్పథమే సమాజాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకుపోగలదన అయిన పేర్కొన్నారు. రానున్న వారం రోజుల్లో వసతి గహ విద్యార్థులకు దాదాపు 10వేల మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ, వేడినీళ్ల సౌకర్యం అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల యజమానులు పేద విద్యార్థులను కొంతమందిని దత్తత తీసుకుని ఉచితగా విద్యను అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాను శాస్త్రీయ మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి ప్రయోగాలు చేసే దిశగా సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సైన్స్‌ఫేర్‌లో విద్యార్థులు దేశానికి ఉపయోగపడే ఇన్నోవేషన్లు తయారు చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



క్రీడల అభివద్ధికి కృషి : ఎమ్మెల్యే సత్తెన్న

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి యాజమాన్యం చొరవతోనే విశాలమైన స్విమ్మింగ్ పూల్ క్రీడా మైదానం ఉండడం వల్ల ఈ ప్రాంతానికి సంబంధించిన అనేక మంది విద్యార్థులు యువకులు వివిధ క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం సింగరేణి యాజమాన్యం కృష్ణ కాలనీలో నిర్మించిన ఈత కొలనులో రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 200మంది వరకు విద్యార్థులు క్రీడాకారులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి భూపాలపల్లి పట్టణంలో 50మీటర్ల పొడవు గల స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. సింగరేణి ఎస్ఓడీ జీఎం రవీంద్ర మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రీడస్ఫూర్తితో ఆడితే విజయం సాధిస్తారని, తల్లిదండ్రుల ఆశయాలను కూడా నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలు నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే పథకాలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పర్సనల్ మేనేజర్ మారుతి, స్విమ్మింగ్‌పూల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పైడిపల్లి రమేష్, కార్యదర్శి మదన్మోహన్, తదితర వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

మేడారం అడవుల్లో కూలిన చెట్లను అటవీశాఖ కలప డిపోకు తరలింపు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో గత మూడు నెలల క్రితం ఆగస్టు 31న జరిగిన ప్రకృతి విపత్తుకు 204హెక్టార్లలో దాదాపు సుమారు 50వేల చెట్లు విరిగిపోయి కూలిపోయిన విషయం విధితమే. పెద్దేగి, జిట్రేగి, బండారు, నల్లమద్ది, నరయాప, బట్టగనం మొదలైన చెట్లను కోసి ఏటూర్ నాగారంలోని అటవీశాఖ కలప డిపోకు తరలించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్రను ముక్కలుగా కోసి లారీలపై తరలించేందుకు అటవీ శాఖ సిద్ధం చేస్తుంది. ఈ కర్రను వేలం వేసి వచ్చిన డబ్బులు ప్రభుత్వ ఖజానాకు జమ చేయునట్లు వన్యప్రాణి విభాగం ఇంచార్జి అటవీశాఖ అధికారి పోలం నరేందర్ తెలిపారు. ఈ ప్రదేశాల్లో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే పర్యావరణాన్ని పర్యవేక్షించి వృక్షాలను తిరిగి నాటనున్నట్లు పేర్కొన్నారు. కాగా తాడ్వాయి వన్యప్రాణి విభాగం అటవీశాఖ ఇన్చార్జి అధికారి పోలం నరేందర్ దగ్గరుండి, అటవీ శాఖ సిబ్బందితో కలిసి వృక్షాలను కోయిస్తున్నారు.



ఆటో డ్రైవర్లకిచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ప్రభుత్వం ఆటో ఓనర్స్, డ్రైవర్స్ కు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ, ఆటో ఓనర్స్,డ్రైవర్స్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసి సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపు మేరకు ములుగు జిల్లా అన్నీ యూనియన్ ఆటో డ్రైవర్లు ఓనర్స్ శనివారం స్వచ్ఛంద బంద్ చేసి ములుగు డిఎల్ఆర్ గార్డెన్స్ నుండి ప్రభుత్వ వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాక్ కార్యదర్శి, ములుగు జిల్లా ఇన్చార్జి వేల్పుల నరేష్, కన్వీనర్ ఎండి జహీర్, టీఏడియు ములుగు జిల్లాఅధ్యక్షుడు గట్ల వీరాస్వామి, ఉపాధ్యక్షుడు భద్రయ్య, కో కన్వీనర్ హరీష్, మల్లేష్, తిరుపతి, అన్నీ యూనియనుల ఆటో డ్రైవర్లు ఓనర్స్ పాల్గొన్నారు.



తాడ్వాయి : మండలంలోని సమ్మక్క సారక్క ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆటోలు బంద్‌ను పాటించి, ఆటో డ్రైవర్లు ఆందోళన, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో తమకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల పొట్టపై దెబ్బ కొట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపించారు. ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం, డబల్ బెడ్రూమ్ ఇండ్లు, ఆటో డ్రైవర్లకు 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క తాడ్వాయి మండల ఆటో యూనియన్ అధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు శ్రీరాం రామారావు, ఆటో యూనియన్ నాయకులు హనుమంతు, శంకర్, మహేందర్ తదితర 30 మంది ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సంబరాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం కావడంతో సంబరాల పేరుతో ప్రభుత్వం ప్రజలను ఆగం చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధూకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పుట్ట మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైయిందన్నారు. ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420హమీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదుసార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈ సారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ ప్రభుత్వం సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. మేనీఫెస్టో కమిటి చైర్మన్‌గా 420 హమీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకే విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై, కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్పటి వరకు ఇచ్చిన హమీల్లో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నయవంచన ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచాలని, లగచర్ల, నిర్మల్ తరహాలో ప్రజల తిరుగుబాటు తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దే

రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దళితబంధు ధర్మ యుద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం రచించి దేశ ఔన్నత్యాన్ని చాటినా అంబేద్కర్‌కు మన దేశంలో గౌరవం దక్కలేదన్నారు. అమెరికా దేశంలో అంబేద్కర్ ఫోటోను డాలర్‌పై పెడితే మన దేశంలో మాత్రం అవమానాలే దక్కాయని, ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను గుర్తించినా దేశంలోని కాంగ్రెస్ పార్టీ మాత్రం గుర్తించలేదన్నారు. ఇప్పటి వరకు రాజ్యాంగ ఫలాలు పొందుతూనే అంబేద్కర్‌ను ఒక్క ఎస్సీ సామాజిక వర్గానికే పరిమితం చేశారని, ఈ విషయాన్ని కాంగ్రెస్‌పార్టీలో ఉన్న దళిత నాయకులు సైతం గుర్తించాలన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి అదే రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ పట్టుకుని దేశం మొత్తం తిరుగుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ఎక్కువ శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కోసమే దళిత బీసీ బంధు అమలు చేశామని, దళితబంధు మా భవిష్యత్తు అని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. దళితబంధు అమలు చేయాలని 50వేల దళితులతో అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చుంటామని మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. దళితబంధు పథకాన్ని కొనసాగించాలని, ఆ పార్టీలోని దళిత నాయకులు సైతం మేల్కొని యుద్ధం చేయాలన్నారు.

కొండాయిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం తీర్మానం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



మండలంలోని కొండాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్లు పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. శనివారం మండలంలోని కొండాయి గ్రామంలో పెసా చట్టం రూపకర్త బీడీ శర్మ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెసా గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రభాకర్ మాట్లాడుతూ పెసా గ్రామ సభలు ఏర్పాటు చేసుకొని హక్కులు, చట్టాలను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునేలా ఈ చట్టాన్ని తయారు చేశారన్నారు. గత ఏడాది జూలై 27న కొండాయి గ్రామాన్ని వరదలు ముంచి 8మంది మతికి కారణం అయ్యిందన్నారు. మినీ మేడారం జాతర సందర్భంగా కొండాయి నుంచి మేడారం వరకు రోడ్డు నిర్మించాలని, రెవెన్యూ, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములకు గిరివికాస పథకం వర్తింప చేయాలన్నారు. దొడ్ల, కొండాయి గ్రామాల మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పూరేడుపల్లి మత్తడి, కట్ట మరమ్మతులు చేపట్టాలని, కొండాయికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. చిన్నబోయినపల్లి వద్ద గోవిందరాజుల కమాన్ ఏర్పాటు చేయాలని ప్రజలు విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, ఆలం గణపతి, దబ్బగట్ల రాజారామ్, ఆలం రమేష్, గోవిందరాజుల పూజారి దబ్బగట్ల గోవర్ధన్, బొచ్చు ప్రకాష్, రాజు, రజిని, రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెసా నిబంధనలు అమలు చేయాలి

తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి మండల ఏజెన్సీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన డబల్ బెడ్రూమ్ ఇల్లు, ఎక్కువ శాతం ఆదివాసీలకే కేటాయించాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మోకాల వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏదైనా పెసా చట్టం ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ మండలంలో ఏజెన్సీ చట్టాలు పెసా, 1/70 తదితర చట్టా లపై అవగాహన ఉన్న అధికారులను నియమించాలని కోరారు. ఏజెన్సీలో ఆదివాసి చట్టాల గురించి తెలియక ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరు చేసిందని, మంజూరైన ఒక నవోదయ విద్యాలయాన్ని తాడ్వాయి మండల కేంద్రంలో నెలకొల్పాలని కోరారు. మండలంలో నెలకొల్పితే ఆదివాసి గిరిజనులకు సంపూర్ణంగా విద్యావంతులై న్యాయం జరుగుతుందన్నారు. అధికారులు స్పందించి కేంద్ర ప్రభుత్వ విద్య సంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న 'రేగ కల్యాణి'

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడి బొజ్జ అరుణ్‌చారి ద్వితీయ కుమారుడు శ్రేయాన్స్ మొదటి పుట్టినరోజు వేడుకలకు శనివారం నిర్వ హించారు. ఈ వేడు కలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్య క్షురాలు రేగ కళ్యాణి పాల్గొని చిన్నారిని ఆశీర్వ దించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు, మాజీ ఎంపిపి ఎనగంటి రామయ్య సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, సీనియర్ నాయకులు మొక్క దుర్గయ్య, కుక్కల ఉప్పలయ్య, చర్ప నరసింహులు, మండల నాయకులు సంకె శ్రావణ్, నునవత్ శ్రీను, బొప్ప వినోద్, చర్ప వీరమోహన్ రావు, పీరిల శ్రావణ్, కొప్పుల కార్తీక్, నవీన్, సమ్మక్క, శేఖర్, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, సంకె సంజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా క్రీడల్లో పాల్గొనాలి

పస్రా ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీఎం కప్ గ్రామీణ క్రీడోత్సవాలలో గెలిపి లక్ష్యంగా క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని రాణించాలని పసర ఎస్ఐ కమలాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల విద్యాధికారి గొంది దివాకర్ అధ్యక్షతన నిర్వహిస్తున్న సీఎం కప్ గ్రామీణ క్రీడల పోటీలను ఎస్ఐ కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పరిధిలో జరిగే వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఆడే క్రీడాకారులు, గ్రామస్థాయిలో రాణించి, మండల, జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి, సీఎం కప్ అందుకోవాలని సూచించారు. ఎంఈఓ దివాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామీణ క్రీడల్లో 200మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు, సుధాకర్, సరిత, టీం కోచ్‌లు, వెంకటస్వామి, మల్లికార్జున్, సోమనాథ్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

తాడ్వాయి : రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్-24 క్రీడా పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున, శనివారం మండల వ్యాప్తంగా సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. అందులో భాగంగా కాటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ విద్యార్థులకు ఘనంగా క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల ద్వారా మానసిక వివాసాన్ని పొందుతారని, క్రీడలు ఆరోగ్యంగా ఉండటానికి దుహదపడతాయన్నారు. సీఎం కప్ క్రీడలను అందరూ సద్వియం చేసుకోవాలని కోరారు.

28 నుంచి 31 వరకు గ్రామీణ బ్యాంకు సేవలు నిలిపివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఈ నెల 28 నుండి 31వరకు నాలుగు రోజుల పాటు నిలిపివేయనున్నట్టు మేనేజర్ జి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు నిలిపేస్తున్నట్టు పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు అంతరాయం కలుగుతుందని, ఖాతాదాలకు వినియోగదారులు గమనించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం డిసెంబర్ 8, 2024

కేటీపీపీలో వెలమ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-గణపురం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ వెలమ సామాజిక పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శనివారం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న వెలమ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. వెలమ సామాజికవర్గం పట్ల మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కేటీపీపీ వెలమ ఉద్యోగులు ముక్తకంఠంతో వ్యతిరేకస్తూ వారి మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర నాయకత్వం చర్యలు చేసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పొనగంటి శ్రీపాల్‌రావు, గుజ్జ వేణుగోపాల్, పోలసాని రవీందర్‌రావు, రసమడుగు లక్ష్మణ్‌రావు, లింగంపల్లి రాజేశ్వర్‌రావు, అజయ్, వీరమనేని నర్సింగరావు, రసమడుగు దేవేందర్‌రావు, పేరాల సురేందర్‌రావు, సాకేత్, పొనగంటి తిరుపతిరావు, ఓరుగంటి మాధవరావు, గుజ్జ జలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి 'సత్తెన్న' పరామర్శ

నవతెలంగాణ భూపాలపల్లి టౌన్



జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మనతెలంగాణ ఫోటోగ్రాఫర్ తోట శ్రీనివాస్ తల్లి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వారి నివాసంలో శ్రీనివాస్ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బుర్ర కుమారస్వామి, దాట్ల శ్రీనివాస్, పిప్పల రాజేందర్, చల్లూరి కమలాకర్, లక్ష్మారెడ్డి బైరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలి

వీఆర్ఏ వారసుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నపురి హరీష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జీవో 81ప్రకారం విద్యార్హతల ఆధారంగా వీఆర్ఏలకు నియమాక ఉత్తర్వులను ఇవ్వాలని 61ఏండ్లు పైబడిన వీఆర్ఏ వారసుల జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చెన్నపురి హరీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 20,555మంది వీఆర్ఏలంతా కలిసి గతంలో 80రోజులు సమ్మె చేసిన కారణంగా గత ప్రభుత్వం జీవో నెంబర్ 81/2023, 85/2023 విఆర్ఎ వ్యవస్థను రద్దు చేసిన 20,555 మంది విఆర్ఎలను జీవో81 ప్రకారం వివిధ విద్యార్హతల ఆధారంగా వీఆర్ఏలకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని జీవో81 జారీ చేసిందన్నారు.వీఆర్ఏ వ్యవస్థలో అధికంగా దళిత, బడుగు బలహీన, వర్గాలకు చెందినవారే ఉన్నారని, నేటికీ జీవో వచ్చినప్పటి నుండి 61సంవత్సరాలు పైబడిన 273మంది విఆర్ఎలు, 40-45మంది వారసులు చనిపోవడం జరిగిందని హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వీఆర్ఏ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని హరీష్ కోరారు.



సాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో 15వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వినయ్ కుమార్‌శర్మ వేకువ జామునే పంచామృతాలతో అభిషేకాలు విఘ్నేశ్వర పూజ, కాగడ హారతి,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,అష్టోత్తర శతనామార్చన, సహస్ర నామార్చన అర్చనలు, అరగింపు మధ్యాహ్న హారతి, సాయంత్రం సంధ్యా హారతి పుణ్యహవాచనం, లక్ష్మిగణపతి హోమ పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వరంగల్ సీపీ ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో అవినీతి నిరోధక వారోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శనివారం ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లకు చెందిన జంగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నన గట్టు అనామిక ప్రథమ స్థానంలో నిలవగా భూపాలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్ మనుశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సర్టిఫికెట్లు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ పోటీలు అవినీతి నిరోధక అవగాహన యొక్క ప్రాముఖ్యతను చేస్తుందని, విద్యార్థులు ఈ అంశంపై వారి అభిప్రాయాలను రచన ద్వారా వ్యక్తీకరించడానికి ప్రోత్సహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ డీఎస్పీ పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ రాజు, పోలీస్ ఇన్స్పెక్టర్ బీ సమ్మయ్య, ఏసీబీ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటుబుక్‌లు పంపిణీ

నవతెలంగాణ-ములుగు

ప్రజా సేవకురాలు, తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేసి, విప్లవ యోధురాలిగా ప్రజాక్షేత్రంలో, ప్రజా సమస్యలపై పోరాడుతూ నేడు మంత్రి స్థాయికి ఎదిగిన సీతక్క సేవా గుణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆర్మీ అధికారి నాగరాజు ములుగు జిల్లా అబ్బాపూర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్మీ అధికారి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కొమరం భీమ్, ప్రస్తుత సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న మంత్రి సీతక్క స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇంతకు మునుపు భారత భూటాన్ సరిహద్దుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల పేద ఆదివాసి విద్యార్థులకు సీతక్క పేరు మీదుగా సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. తదనంతరం అధ్యాపక బృందం, జిల్లా అధికారులు ఆర్మీ ఆఫీసర్ నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆటో యూనియన్ బంద్ విజయవంతం

నవతెలంగాణ-రేగొండ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆటో యూనియన్ బంద్ ఉమ్మడి రేగొండ మండలంలో విజయవంతమైంది.మండలంలోని శ్రీబుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ఆటో కార్మికులంతా బందులో పాల్గొని సమావేశం ఏర్పాటు చేశారు.

సరస్వతి పుష్కరాల నిర్వహణకు నివేదిక అందజేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

2025సంవత్సరం మే నెలలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలు నిర్వహణకు అధికారులు అంచనాలు నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాలు నిర్వహణపై రెవెన్యూ, దేవాదాయ, పంచాయతీరాజ్‌సమాచార, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మత్స్యశాఖ అధికారులతో సరస్వతి పుష్కరాల ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం కాళేశ్వరంలో మే 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు 12రోజుల పాటు పుష్కరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు నిబద్ధతతో పని చేసి 12రోజుల పాటు జరిగే పుష్కరాలను విజయవంతం చేయాలన్నారు.



గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరంలో అన్ని ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిపిఓ నారాయణరావు, డిపిఆర్వో శ్రీనివాస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్అండ్‌బి ఈ ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఓ మారుతి, తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రేగుల సహదేవ్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. నిరసన కార్యక్రమానికి తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం పలు ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొని మద్దతు తెలిపారు. 18ఏండ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్లా సునీత మాట్లాడుతూ రెండ్రోజుల్లో ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రేగూరి సుభాకర్‌రెడ్డి, కుసునపు కిరణ్



కుమార్, టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు పెండెం మధుసూదన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నక్క తిరుపతి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కుర్రె ప్రవీణ్, రమేష్ నాయక్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బీ. సేవానాయక్ వివిధ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

అటవీ రోధనను అర్థం చేసుకునేదెవరు?

వక్ష శాస్త్రవేత్త డాక్టర్ సుతారి సతీష్

నవతెలంగాణ- ములుగు

అటవీ రోదన ను అర్థం చేసుకునేదెవరనివక్ష శాస్త్రవేత్త డాక్టర్ సుతారి సతీష్ ప్రశ్నించారు. ఆగస్టు 31, 2024 రోజు పీడనంలో తేడా వలన ఏర్పడ్డ సమాంతర గాలుల (టోర్నాడో లాంటి) వల్ల అధికారిక లెక్కల ప్రకారమే ఏటూరునాగారం అభయారణ్యంలో సుమారు 334 హెక్టారులలో మేడారం-తాడ్వాయి, దొడ్ల-కొత్తూరు, జలగలంచ-లవ్వాల ప్రాంతాల్లో దాదాపు రెండు లక్షలకు పైన చెట్లు నేలకొరిగాయన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనకు సెప్టెంబర్ 3,4తేదీలలో విధ్వంసం జరిగిన ప్రాంతంలో డాక్టర్ డోబ్రీయల్ పర్యటించి పలు సూచనలు చేశారని, చర్యలు చేపడుతారని అన్నప్పటికీ ఆచరణలో శూన్యంగా మారిందన్నారు. అభయారణ్యంలో జరిగిన అటవీ విధ్వంసాన్ని డాక్టర్



సుతారి సతీష్ జాతీయ స్థాయిలో, చాలా ప్రాధాన్యం గడించిన కరెంట్ సైన్స్ జర్నల్‌లో నవంబర్ 25, 2024 న శాస్త్రోక్తంగా పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. అటవీ నష్టం జరిగిన ప్రాంతంలో స్థానిక మొక్కల పెరుగుదల, రెజెనెరేషన్ బాగానే ఉంది, చెట్లు కూలిపోయిన ప్రాంతంలో స్థానిక మొక్కల విత్తనాలను లేదా నర్సరీలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పెంచిన స్థానిక మొక్కలను మాత్రమే నాటి, అక్కడి జీవవైద్యానికి ఇబ్బంది కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటికైనా అధికారులు అటవీ శాఖలో అనుభవం గడించిన నిపుణులచే, ప్రొఫెసర్లు, పరిశోధకులచే విస్తృత స్థాయి చర్చలు చేశాక మాత్రమే ముందుకు పోవాలని సూచించారు.అంతేకాని అనాలోచిత, అశాస్త్రీయమైన పద్ధతులు చేపట్టి సమయాన్ని, డబ్బులను వృథా చేయొద్దని, అభయారణ్యం వైవిధ్యాన్ని చెడగొట్టొద్దని,ప్రకతి వైపరీత్యం జరిగి వంద రోజులైనా ఇప్పటికి దానిపై తీసుకున్న, తీసుకోబోయే చర్యలతో సమగ్ర నివేదికను బహిర్గతం చేయాలన్నారు.

రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలి

అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలి

రాష్ట్ర దళితబంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్

నవతెలంగాణ-ములుగు

రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేస్తూ, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా, మండల రెండో విడత దళితబంధు ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్‌తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కోకిల మహేష్, మడికొండ రమేష్ మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేస్తూ, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించి రాష్ట్రంలో ఉన్న రెండో విడత దళిత బంధు లబ్దిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా నాయకులు జన్నారపు శ్రీనివాస్, గరిగే నర్సింగరావు, ములుగు



జిల్లా నాయకులు తోగరు అశోక్, ఏటూరునాగారం మండల అధ్యక్షులు మాదరి రాంబాబు, కుమ్మరి చంద్రబాబు, మంగపేట మండల బాధ్యులు జయరాజు, వెంకటాపూర్ మండల బాధ్యులు దశరథం చింతరాజు పసుల కార్తీక్ ఇనుముల రమేష్, వివిధ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందిస్తాం

భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి-త్రీలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందిస్తామని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ తెలిపారు శనివారం సింగరేణి ఓసి త్రీ ప్రాజెక్టు కొరకు భూసేకరణ చేయుచున్న ధర్మారావుపేట గ్రామ శివారులో గల షాలకుంట పారకం క్రింద గల 38.05 గుంటల విస్తీర్ణం భూమిని, కొండపల్లి గ్రామము వద్ద గల .26.22 గుంటల విస్తీర్ణం గల భూమిని పరిశీలించారు. రైతుల భూములను సంస్థ సేకరిస్తున్నా హద్దును సింగరేణి ద్వారా క్షున్నంగా పరిశీలించారు. రైతుల భూములలో ఉన్న పామ్ ఆయిల్, బోరులను, బావులను, చెట్లను, డ్రిప్ ఇరిగేషన్‌ను పరిశీలించారు అతి త్వరలో ఈ భూములకు సింగరేణి వారిచే నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.సత్యనారాయణస్వామి, సింగరేణి అధికారులు గణేశ్‌జాదవ్,



సర్వేయర్ నిరంజన్, ఆర్ఐ దేవేందర్, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, సింగరేణి సర్వేయర్లు భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు అండగా నిలవాలి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'ను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్

నవతెలంగాణ-ములుగు

సామాన్య ప్రజలకు అండగా నిలవాలని, విద్యా వైద్యం, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. శనివారం హైదరాబాదులోని క్యూన్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొటం రవి పటేల్, జనగాం జిల్లా కో ఆర్డినేటర్ తుప్పతి శ్రీనివాస్, హైమద్ పాషా, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.





జిల్లా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-ములుగు

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డిని శనివారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఘనంగా సన్మానించారు.జిల్లా కేంద్రంలో నూతన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొదటిసారి ఏర్పాటు చేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ మాట్లాడుతూ ముందుగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలపై కళా ప్రదర్శనలు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ సాంస్కతిక సారథి ఎండి రహీముద్దీన్ కళాబృందం శనివారం ములుగు మండలం పులిగుండం, సారంగపల్లి, ఆరేపల్లి, గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగ పరుచుకోవాలనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్,బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త కాటిమైన సమ్మయ్యపై శనివారం అడవిపంది దాడి చేయడంతో రెండు చేతులు విరిగిపోయాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సమ్మయ్య శనివారం పత్తి చేనువద్దకు వెళ్లగా చేనులో అడవి పంది ఒకేసారి సమ్మయ్యపై దాడి చేసింది. దీంతో గమనించి కుటుంబ సభ్యులు సమ్మయ్యను మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు.



తొలి ఏడాది పాలన విజయవంతం

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ఈ విజయోత్సవ సభ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ఆవరణలో శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశ్చిమ ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి ,కె ఆర్ నాగరాజు యశస్వినిరెడి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిఅనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడారు. ఈ విజయోత్సవ సభ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితంమని అన్నారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో అవమానాలు,కేసులు,దెబ్బలు తిన్నారని, అధికారంలోకి రాగానే కష్టపడ్డ నేతలకు పదవులు ఇవ్వాలని చూసిన క్రమంలో వారిపైన ఉన్న కేసుల వల్ల ఎలాంటి అర్హత లేదని చెప్పడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ యాత్ర చైర్మన్ కుసుర్ పాషా జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు,పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షులు,సోషల్ మీడియా కార్యకర్తలు,కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పడిపూజ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అయ్యప్ప స్వామి పడిపూజ హనుమకొండ లోని శనివారం ఎక్సైజ్ కాలనీ డి ఈ రవి కిరణ్ గురు స్వామి స్వగహంలో మహా పడిపూజ బ్రహ్మశ్రీ వెల్ది ప్రదీప్ శర్మ కరంలచే అంగరంగ వైభవంగా మహాద్భుతంగా అయ్యప్ప స్వాముల భజనలతో జరిగింది. ఈ కార్యక్రమంలో 53 కార్పొరేటర్ సోద కిరణ్, కార్పొరేటర్ సునీల్, వీరస్వామి గౌడ్, దూశెట్టి భాస్కర్, పెరుమాళ్ళ శ్రీనివాస్ గౌడ్, భయాన సంతోష్, బాలరాజ్, రాజేంద్ర, జితేందర్, లింగమూర్తి, ఉదయ, సిహెచ్.భాస్కర్, ఏ.శ్రీనివాస్, ప్రమోద్, రాము, గాయకుడు రామచంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 8
మహబూబాబాద్
ఆదివారం డిసెంబర్ 08, 2024 www.navatelangana.com

వరంగల్

వరంగల్ పద్మ బ్రాహ్మణులకు ఘన సన్మానం



నవతెలంగాణ-వరంగల్

నవంబర్ 24న చింతల్ ఫ్లైఓవర్ వరంగల్‌లో జరిగిన పద్మశాలీల వన సమారాధనలో పాల్గొని సేవలందించినందుకు గాను వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ 30 మంది పద్మ బ్రాహ్మణులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం శనివారం దేశాయిపేట రోడ్డు రామనాథపురి లోని పేరిని నిలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆడెపు రవీందర్ సభా అధ్యక్షత వహించారు. వరంగల్ జిల్లా పద్మశాలి నేతలు, వరంగల్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ వద్నాల నరేందర్, తెలంగాణ ప్రాంత సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్, ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, ఉపాధ్యక్షులు చిప్ప వెంకటేశ్వర్లు, యువజన అధ్యక్షులు బేతి అశోక్, బైరి శ్యామ్, బైరి మురళీకృష్ణ, రాజు అశోక్ తదితరులు హాజరయ్యారు. సభాధ్యక్షులు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పద్మ బ్రాహ్మణులు చేస్తున్న సేవలను కొనియాడారు. వన సమారాధన కార్యక్రమం పద్మ బ్రాహ్మణులు మంత్రోచ్చారణ వల్ల పండుగ శోభ తెచ్చిందన్నారు వరంగల్ జిల్లా పద్మశాలీలు మన పద్మ బ్రాహ్మణుల సేవలను వినియోగించుకోవా లన్నారు. ఈ సందర్భంగా 30 మంది పద్మ బ్రాహ్మణులను శాలువా షీల్డులతో అధ్యక్షులు ఆడెపు రవీందర్ జిల్లా సంఘం నేతలు ఘనంగా సన్మానించారు.

దైవనామస్మరణతో ఆధ్యాత్మిక చింతన



నవతెలంగాణ - పర్వతగిరి

శివనామం, రామ నామం స్మరణతో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని పర్వతగిరి వేణు గోపాలస్వామి భక్త జన బృందం అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో వేణుగోపాల స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం శివనామం, రామనామం వ్రాసిన 100 ప్రతులను శృంగేరి పీఠంకు పంపించనున్నట్లు భక్త బృందం సభ్యులు పద్మజ, సుభాషిని, మాలతి, మల్లికార్జున్, కృష్ణవేణిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం మొత్తం శివ నామం, రామనామం ప్రతులు వంద కోట్లు లిఖించి, శృంగేరిలో నిర్మించబోయే రామాలయంలో ఇవి నిక్షిప్తం చేయాలనే ఉద్దేశ్యంతో శృంగేరి పీఠం వారు ఈ మహోద్యమాన్ని తలపెట్టారన్నారు.

కాలిపోయిన వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..
రైతుల ఇబ్బందులు..
పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి శివారు దేవీలాల్‌తండాలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నెల రోజుల క్రితం కాలిపోయిందని, విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తండా రైతులు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్‌ను వ్యవసాయ పొలాల నుంచి తీసుకువచ్చి రోడ్డు వద్ద పెట్టినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని, తాము ఇబ్బంది పడుతున్నామని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇట్టి విషయంపై నవతెలంగాణ సంబంధిత ఏడీఈ తిరుపతిని వివరణ కోరగా శుక్రవారం మా దృష్టికి వచ్చిందని వెంటనే స్పందించి సిబ్బందితో శనివారం మరమ్మత్తులు చేపట్టి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చినట్లు ఏడీఈ తిరుపతి, ఏఈ శ్రీధర్ లు తెలిపారు.

క్రీడలతోనే ఆరోగ్యం..
ఎంపీడీవో నల్లా శ్రీవాణి..

నవతెలంగాణ-చెన్నారావుపేట



క్రీడలతోనే పరిపూర్ణ ఆరోగ్యమని ఎంపీడీవో నల్లా శ్రీవాణి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు శనివారం అట్ట హాసంగా ప్రారంభమయ్యా యి. హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నారావుపేట మండల ఎంపీడీవో నల్లా శ్రీవాణి హాజరై మాట్లాడారు. క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని, ప్రతిరోజు గంటపాటు విద్యార్థులు, యువకులు క్రీడలకు తమ సమయాన్ని కేటాయించాలన్నారు. సెల్‌ఫోన్ గేమ్‌లకు స్వస్తి చెప్పాలని, శారీరక మానసిక వికాసం పెంపొందించే క్రీడలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాషు మియా, పరికి మధు, ఉప్పరపల్లి హైస్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చింతకింది సుజాత తదితరులు పాల్గొన్నారు.

మగ్దుంపురంలో.. మెడికల్ క్యాంపు..

నవతెలంగాణ - చెన్నారావుపేట

జయముఖి ఫార్మసీ కళాశాల, మెడికవర్ హాస్పటల్ వైద్యులు మెడికల్ క్యాంపు నిర్వహించారు. శనివారం మగ్దుంపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సంయుక్తంగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు గ్రామస్తులకు బీపీ, ఈసీజీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జయముఖి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాసుదేవమూర్తి, పంచాయితీ కార్యదర్శి రమ్య, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ డీఎంవో చార్లీన, మార్కెటింగ్ పీఆర్‌వో సందీప్, నర్సింగ్ స్టాప్ కళ్యాణి, జ్యోతి, నీలవేణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు
కన్నుల పండువగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో కొలువుదీరిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఆలయంలో కొలువుదీరిన నాగేంద్ర సుబ్రహ్మణ్యస్వామికి ఆలయ అర్చకులు శాస్త్రి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు, ముడుపుల కార్యక్రమాలు చేపట్టారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ ఉత్సవం కన్నుల పండువగా సాగింది. ఆలయ అర్చకులు బీవీఎస్ శాస్త్రి ఆధ్వర్యంలో వేద జ్యోతిష పండితులు శ్రవణ శాస్త్రి, వరప్రసాద్ శర్మ డింగరి శేష పవన్ కుమార్ ఆచార్యులు కళ్యాణ క్రతువు జరిపించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్‌రావు, కొత్తకొండ గణేష్, విగ్రహ దాతలు బొల్లం పూర్ణ చంద్రాధిక దంపతులు, శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి నామస్మరణతో ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.



శానిటరి అధికారి, కౌన్సిలర్‌లకు ఎమ్మెల్యే పరామర్శ..

నవతెలంగాణ-తొర్రూరు



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, 1 వ వార్డ్ కౌన్సిలర్ బుసాని రాము, తొర్రూరు మున్సిపల్ సానిటరీ అధికారి దేవేందర్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి రాగా వారిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి శనివారం పరామర్శించారు. మనోధైర్యాన్ని అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సన్న వడ్ల మాదిరిగా దొడ్డు రకానికి కూడా బోనస్ ఇవ్వాలి: ఎఐకేఎంఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులు పండించిన సన్న రకం ధాన్యంతో పాటు దొడ్డు రకం ధాన్యాన్ని కూడా బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే.తాజ్‌పాషా డిమాండ్ చేశారు. శనివారం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం లక్ష్మీ పురం (బి)గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం అఖిల భారత రైతు కూలి సంఘం (ఎఐకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే. తాజ్‌పాషా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి రాగానే రైతులు పండించిన ఎరటలకు పెట్టుబడులకు తగట్లుగా ధరలతో పాటు బోనస్‌లు కల్పిస్తామని హామీ



ఇచ్చారు కాని అధికారులకు వచ్చిన తర్వాత దాన్ని మాత్రమే రూ.50 రూపాయలు బోనస్ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో నూటికి 80 శాతం శాతం దొడ్డు వడ్లనే వేశారని మిగతా 20 శాతం రైతులు సన్న వడ్లను వేశారాని రైతులు పండించిన సన్న, దొడ్డు వడ్ల ఒకే మాదిరిగా బోనస్‌లు చెల్లించాలని వారు కోరారు. ధాన్యం శుద్ధి చేసే యంత్రాలు కూడా కేంద్రాల వద్ద లేవని, కొనుగోలు కేంద్రాలల్లో కనీస సౌకర్యాలు సమాకూర్చాలని, ధాన్యం కాంట పెట్టేటప్పుడు 41కేజీలకు కాంటపెట్టే 40కేజీలకు మాత్రమే ధరను కల్పించడం జరుగుంతుందన్నారు. ఇచ్చే గోనె సంచులపై మార్కులు పెట్టినందుకు రూ.ఐదు అదనంగా తీసుకోవడం తగదన్నారు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి సన్నధాన్యానికి మాదిరిగా దొడ్డు ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీష్, ఆలకుంట్ల ఎల్లయ్య, చారి విమల, వెంకన్న, రాజు, రామకృష్ణ, శాంతి, సరోజన, జ్యోతి, హన్ను, ప్రమోద్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వంద శాతం భర్తీ చేయాలి
అదనపు కలెక్టర్, డీఈవోలకు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు

స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 100 శాతం డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర బీఎడ్ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సలపతి పాండు, ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్, చట్ల శ్రీనివాస్, ఐలేష్, ఉదయ్ కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్, డీఈఓలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీఎడ్ నిరుద్యోగుల సంఘం ఆదేశాల మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 100% శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని కలెక్టర్లకు, డిఇఓ లకు వినతి పత్రం అందించాలని పిలుపులో భాగంగా మన మహబూబాబాద్ జిల్లాలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, డిఇఓ కి వినతి పత్రం అందించామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీఎడ్ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సలపది పాండు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి కిరణ్ కుమార్, చట్ల శ్రీనివాస్, ఐలేశ్వర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి
నిరసన సమ్మెలో కార్మికులు

నవతెలంగాణ -మరిపెడ



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆటో కార్మిక సంఘం మరిపెడ మండల గౌరవ అధ్యక్షులు జి.హచ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ఆటో కార్మిక సంఘం పిలుపులో భాగంగా కార్మికులు ఒక్కరోజు సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు గిరాకీలు తగ్గినట్లు తెలిపారు. పిల్లల చదువులు కోసం తెచ్చిన అప్పులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రత్యేకమైన ఆలోచన చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఆటో కార్మికులుగా రవాణ సౌకర్యం కల్పించడంలో ఆటో కార్మికుల నుండి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్.సీతయ్య, జె.వినోద్, కె.యాకయ్య, బి.సక్రు, ఎస్‌కే.యాకూబ్, ఎస్‌కే.మక్సూద్, నాగరాజు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



నవతెలంగాణ-గూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు, మండలంలో లైన్ తండా కొనుగోలు కేంద్రం వద్ద ప్రతినిధి బృందంతో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేయాలని లేదంటే అకాల వర్షాలతో రైతులను ఇబ్బందులు పడుతున్నారన్నారు. తుకాలు, రవాణా, దిగుమతి తొందరగా జరిపించి వారం రోజులలో రైతులకు బోనస్‌తో కలిపి డబ్బులు చెల్లించాలన్నారు. . అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కారం చేయకపోతే ఆందోళనలు చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఈరేల్లి మల్లేష్‌తోపాటు లింగాల రాజు ఎల్లగౌడ్, సురేష్ మీరు చంద్రు వెంకన్న, శీను రవి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలి
ఎఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతుల పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న దోపిడీని నివారించి, వాస్తవ సాగుదారుల పత్తిని సీసీఐ బేషరతుగా కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐకేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేడీఎం కార్యాలయంలో మార్కెట్ అధికారులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ పత్తి రైతులు ఎన్నో వ్యయప్రయాసాలకు వచ్చి ప్రకృతి వైపరీత్యాలను దాటుకొని అరకొరగా పత్తిని పండిస్తే మద్దతు ధర కల్పించి ఆదుకోవలసిన సీసీఐ, మార్కెట్ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌రెడ్డి హంసారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్, ఎఐసీటీయూ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్, పరిమళ గోవర్ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు ఉపేందర్‌రావు కుటుంబానికి రూ.లక్ష 40 వేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-బయ్యారం/గూడూరు/కొత్తగూడ:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయుడు ఉపేందర్ కుటుంబానికి తోటి ఉపాధ్యాయులురూ.లక్ష 40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని గంధంపల్లి గ్రామానికి చెందిన సంద్ర ఉపేందర్ గంగారం మండలంలోని ఎంపీపీఎస్ పులసంవారి గుంపు పాఠశాలలో పని చేస్తూ గత నెల 25వ తేదీన లారీ ప్రమాదంలో మరణించారు. ఈసందర్భంగా గంగారం, కొత్తగూడ గూడూరు మండలాల్లోని ఉపాధ్యాయులు మరణించిన సంద్ర ఉపేందర్‌రావు కుటుంబ సభ్యులకు 1,40,000/- (ఒక లక్ష 40 వేల) వేలను తమ వంతుగా ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో కోమట్ల గూడెం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు పెనుక వీరస్వామి, బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, వాసం ప్రభాకర్, పూనేమ్ రామచందర్, ఈసం నరసింహారావు, నెల్లుట్ల భాస్కర్, కల్తీ ఎల్లయ్య, మల్లెల సాంబయ్య, బాబురావు, ఆదినారాయణ, సైదులు, ఆనందరావు, విజేందర్, వీరులాల్, నరసింహారావు, రమేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు అన్ని రకాలుగా తోడ్పాటును అందిద్దాం



నవతెలంగాణ-గార్ల:

రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, ఎంఈవో ఎం.రామచంద్రరావులు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విద్య వనరుల కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యాలున్న వ్యక్తుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం, వారి సుస్థిరమైన భవిష్యత్తు కోసం వారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా వారికి ప్రోత్సహక బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో మంగమ్మ, హెచ్‌ఎంలు యం.శివ, బి.వీరు, ఉపాధ్యాయులు, వికలాంగులు ఉన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రంలో ఈనెల 9వట తేదీన ఉదయం తొమ్మిది గంటలకు కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు కోరారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఆవిర్భావ వేడుకలు, సోనియాగాంధీ జన్మదిన వేడుకతో పాటు, ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు, రైతులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎం.రాముగౌడ్, బి.నాగేశ్వరరావు, బి.సుందర్, వీరన్న, టి.శ్రీను గౌడ్, వెంకన్న, హరి, రామ చంద్రు తదితరులు పాల్గొన్నారు.

ధాతృత్వం చాటుకున్న ఎన్‌ఆర్ఐ పూర్ణచందర్‌రావు
ప్రభుత్వ పాఠశాల సీసీ కెమెరాలకు రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-వర్ధన్నపేట

తనను కన్న ఊరు, చదువుకున్న పాఠశాలకు తన వంతుగా సహకారం అందించాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎన్‌ఆర్ఐ పాఠశాలకు రూ.లక్ష విరాళం అందించి తన యొక్క ధాతృత్వాన్ని చాటుకున్నారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో రాత్రి వేళలో కొందరు పోకిరిలు పాఠశాలలో ఆవరణంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న ఎన్‌ఆర్ఐ పూర్ణచందర్‌రావు సీసీ కెమెరాలకు రూ.లక్ష విరాళంగా అందజేశారు. పట్టణ కేంద్రానికి చెందిన అల్లమనేని మోహన్‌రావు పెద్ద కుమారుడు ఎన్‌ఆర్ఐ అలమనేని పూర్ణచందర్‌రావు తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్, ఉపాధ్యాయులు రమణారావు, ఎన్‌సీసీ కమాండర్ మనుజేందర్ రెడ్డి, పీఈటీ కుమారస్వామి, ఉపాధ్యాయులు బరిగేల దేవయ్య, మదన్‌మోహన్, పలువురు పూర్ణచందర్‌రావును అభినందించారు.



కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి
డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సీహెచ్ వనకర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



కుష్టువ్యాధి పై ప్రజలు, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సీహెచ్.వనకర్ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు పట్టణంలో జరుగుతున్న కుష్టు వ్యాధి గుర్తింపు సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టు వ్యాధిపైన ఇంటి ఇంటి సర్వే ఈ నెల డిసెంబర్ 2 నుండి డిసెంబరు 15 వరకు కుష్టు వ్యాది గుర్తింపు సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా టీచర్స్ కాలనీలో, బీరప్పనగర్, రాజీవ్ నగర్, కాలనీలలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి క్షేత్రస్థాయిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇంటింటికి సర్వేలో వైద్య ఆరోగ్య సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వెన్నెల సూపర్‌వైజర్ జయమని, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ మధుసూదన్ తెలిపారు. తొర్రూర్ విద్యుత్ వినియోగదారులకు ఈనెల 8న ఆదివారం(నేడు) విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయినగర్, అన్నారంరోడ్డు, టీచర్స్ కాలనీ, మహబూబాబాద్ రోడ్డు, సర్వేనగర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ప్రజలు సహకరించాలని తొర్రూరు విద్యుత్ శాఖ డీఈ మధుసూదన్ కోరారు.

చింత సమ్మయ్య ఆశయాలను కొనసాగిద్దాం



నవతెలంగాణ-బయ్యారం:

రిటైర్ ఉపాధ్యాయుడు, తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ సీనియర్ కార్యకర్త చింత సమ్మయ్య గత నెల 25వ తేదీన మరణించారు. వారిని స్మరించుకుంటూ టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం వారి స్వగ్రామం గౌరారంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో సంఘం జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ చింత సమ్మయ్య నికార్సయిన ఫెడరేషన్ కార్యకర్త అని, బయ్యారం ప్రాంతంలో ప్రభుత్వ విద్యా పరిరక్షణకు, ఫెడరేషన్ వ్యాప్తికి కృషి చేసిన గొప్ప ఉపాధ్యాయుడు అని అన్నారు. వారు పని చేసిన చోట నిజాయితీగా విద్యార్థిని విద్యార్థులకు సేవలందిస్తూ వారి అభివృద్ధికి కషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా బాధ్యులు మల్లెల సాంబయ్య, సోమ విష్ణువర్ధన్, రాచకొండ ఉపేందర్, గుగులోత్ కిషన్, కొమిరే ఉప్పలయ్య, భద్రాద్రి కొత్తగూడెం టీపీటీఎఫ్ బాధ్యులు గుమ్మడి సమ్మయ్య, ఎడబ్ల్యూఎఫ్ రాష్ట్ర బాధ్యులు, బయ్యారం మండల విద్యాధికారి దేవేంద్ర చారి, గెజిటెడ్ హెడ్మాస్టర్ చింత బుచ్చి రాములు, డాక్టర్ వెంకట రాములు, గోవర్ధన్, బి.మంగీలాల్, ధనుంజయ నాయుడు, కోడం శ్రీనివాస్, శ్రీలత, సురేష్‌రెడ్డి, ఎటీఎఫ్ మండల బాధ్యుల ఈసం వెంకన్న, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎటీఎ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గంగారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆట మండల అధ్యక్షులుగా జబ్బరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెనుక ప్రేమ్‌సాగర్, ఉపాధ్యక్షులు చుంచ రమేష్, కోశాధికారి సోలం సంతోష్ కుమార్, కార్యదర్శులుగా గుమ్మడి వెంకటలక్ష్మి, ధనుసరి శాంత, ముడిగ రమేష్, ముడిగ సుధాకర్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణపాక పాపారావు, ఉపాధ్యక్షులు ఈసం సురేందర్‌రావు, వద్ద వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గుంట సూర్యనారాయణ, కోశాధికారి గట్టి శ్రీనివాస్, చీమల సైదులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్-2024 10,11, 12 తేదీలలో మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో జరిగే వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, యోగ చెస్ అథ్లెటిక్స్ ఈవెంట్లలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని క్రీడల కన్వీనర్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, విద్యాశాధికారి స్పోర్ట్స్ ఆఫీసర్ చుంచ కొమ్మాలు సూచించారు.

బీడీ శర్మ వర్ధంతి

నవతెలంగాణ-కొత్తగూడ



"పేసా చట్టం" రూపకర్త ఆదివాసి హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బ్రహ్మదేవ్ శర్మ (బీడీ శర్మ) ఐఏఎస్ 9 వ వర్ధంతి కార్యక్రమం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బమండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మదేవ్ శర్మ(బీడీ శర్మగా సుప్రసిద్ధులు) ఒక 5,6 దశాబ్దాలపాటు ఈ దేశ పేద ప్రజల గురించి ముఖ్యంగా ఆదివాసిల కొరకు అహోరాత్రులు శ్రమించిన ఒక ఐఏఎస్ అధికారి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, సిద్ధమైన లక్ష్మీనారాయణ, మద్దెల నరసయ్య , మల్లెల లక్ష్మయ్య, పాయం సూరయ్య, మద్దెల సారక్క, ఈవో అధ్యక్షురాలు సంధ్య, పాయం రమ తదితరులు పాల్గొన్నారు .

తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు కేశగాని వీరయ్య కల్లు గీత వృత్తిలో భాగంగా శుక్రవారం సాయ oత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి జారి పడ్డంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు. మీతుడికి భార్య కనకతార తోపాటు కుమారులు సోమేశ్, మహేష్‌లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ధీకొండ మధుగౌడ్ కోరారు.